www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
31.03.2024
సంపుటి:2 సంచిక: 170

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

రియల్ టాక్ పేజీ 3లో



## రీ సేల్ ట్రెండ్

REAL TALK

- సిటీలో రీసేల్ ప్రాపర్టీలపై ఆసక్తి
- రూ. 40లక్షల లోపు ఇళ్లను అడిగేవారు ఎక్కువ
- అవుట్ స్కర్ట్ ఏరియాల్లోనూ గిరాకీ
- నిర్మాణ ప్రాజెక్టులతో సమానంగా రీసేల్ క్రయవిక్రయాలు
- మరో ఆరు నెలల వరకు ఫుల్ డిమాండ్



- వేసవిలో తాగునీటి కొరత లేకుండా చూడాలి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం
- నేడు ఢిల్లీ వెళ్లనున్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం 'భట్టి'
- ఇప్పటికే 13 ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన హైకమాండ్
- మిగిలిన నలుగురు క్యాండిడేట్ల ఎంపికపై నేడు నిర్ణయం

## రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉండొద్దు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని.. తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆఫీసర్లను అలర్ట్‌చేశారు. శనివారం సెక్రటేరియట్‌లో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎండాకాలం కావడంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని, అందుకు సరిపడే విద్యుత్‌ను అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. డిమాండ్‌కు సరిపడేంత విద్యుత్‌అందుబాటులో ఉందని, కరెంటు పోయిందనే కంప్లైంట్‌రాకుండా అలర్ట్‌గా ఉండాలన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది ఎక్కువగా విద్యుత్ ను సరఫరా చేయడం కొత్త రికార్డును నమోదు చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నప్పటికీ కోత లేకుండా విద్యుత్‌అందించటంలో డిస్కంలు సమర్థవంతమైన పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. రాష్ట్రంలో సగటున 9712 మెగావాట్ల విద్యుత్ లోడ్ ఉంటుంది. గత రెండు వారాలుగా 14,000 మెగా వాట్ల నుంచి 15, 000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటోంది. ఏప్రిల్ నెల రెండోవారం వరకు ఇంచుమించుగా ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని విద్యుత్ అధికారులు అంచనా వేశారు. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే స్టూడెంట్లకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. గత ఏడాది జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా అయింది. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో రోజుకు సగటున 251.59 మిలియన్ యూనిట్ల విద్యుత్‌సరఫరా జరిగింది. గత ఏడాది మార్చి 14న 297.89

మిగతా 2లో

### నేడు ఢిల్లీ వెళ్లనున్న సీఎం, డిప్యూటీ సీఎం

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ నేడు ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో మిగిలిన4 లోక్‌సభ స్థానాల అభ్యర్థులపై అధిష్టానంతో కలిసి చర్చించనున్నారు. రెండు రోజులుగా నియోజకవర్గాల నేతల అభిప్రాయాలను స్క్రీనింగ్ కమిటీ తీసుకుంది. కాగా ఇప్పటికే 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ వరంగల్, ఖమ్మం, కరీంనగర్ తదితర స్థానాలను పెండింగ్ లో పెట్టింది. రేపటితో ఈ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులెవరో క్లారిటీ రానుంది.**



### మాజీ ప్రధాని పీవీకి భారతరత్న ప్రదానం

- స్వీకరించిన కుమారుడు ప్రభాకర్‌రావు
- హాజరైన సీనియర్ నేతలు, కేంద్రమంత్రులు
- నేడు అద్వానీకి అందజేయనున్న రాష్ట్రపతి, ప్రధాని
- పీవీ సేవలను కొనియాడిన ప్రధాని మోడీ

వివరాలు 2లో

### అరుణాచల్ ప్రదేశ్‌లో 10 ఎమ్మెల్యేలు ఏకగ్రీవం

- ముగిసిన నామినేషన్ ల ఉపసంహరణ గడువు
- 60 స్థానాలకు 10 ఏకగ్రీవం
- అంతా బీజేపీ అభ్యర్థులే..



వివరాలు 2లో

### భవిష్యత్ మనదే..

- వెళ్లిపోయినోళ్లను చేర్చుకొనే ప్రసక్తే లేదు
- మనం నష్టం చేసినవాళ్లను వదిలిపెట్టం
- కేకేకు ఏం తక్కువ చేశాం
- కాంగ్రెస్ నిర్ణయాలతో రాష్ట్రం నాశనం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు



వివరాలు 2లో





### కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి

వివరాలు 2లో

## వారసుల కోసమే జంపింగ్స్!

'మాదేముంది అన్నీ చూశాం.. ఇక మా వారసులకు అవకాశం ఇవ్వండి.. మాకు పదవులు ఉన్నా.. పోయినా సరే.. మా కుమారుడికి, కూతురుకు, భార్యకు ఎవరో ఒకరిని మా వారసులుగా నిలబెట్టండి. కుదిరితే ఎంపీ.. ఒక వేళ గెలవకపోతే ఎమ్మెల్సీ.. ఇలా ఏదో ఒకటి .. కానీ ఈ సారే అవకాశం ఇవ్వండి.. ఎలాగైనా మా కుటుంబం నుంచి బరిలోకి దించాల్సిందే. వారిని రాజకీయ అరంగ్రేటం చేయించాల్సిందే.. ఇది ఇప్పుడు అధికార పార్టీలోకి వెళ్తున్న సీనియర్‌నాయకులు 'హస్తం' పార్టీ పెద్దల వద్ద పెడుతున్న ప్రపోజల్స్'.. ఇలా రాష్ట్రంలో ఫ్యామిలీ ప్యాకేజీల పాలిటిక్స్ సంచలనం రేపుతున్నాయి.

### తెలంగాణలో కొనసాగుతున్న నయా ట్రెండ్

- ప్రమోషన్ల కోసం పార్టీలు మారుతున్న సీనియర్లు
- ఏ పార్టీ అయినా సరే.. ఎన్ని విమర్శలొచ్చినా ఓకే..
- కొడుకు, కూతురు, భార్య పొలిటికల్ కెరియర్ ముఖ్యం
- వారసుల రాజకీయ భవిష్యత్ సెట్ చేయడమే లక్ష్యం
- దశాబ్దాల కెరియర్‌ను పణంగా పెడుతున్న సీనియర్లు
- ఎన్నికల వేళ.. రోజుకో ఫ్యామిలీ రాజకీయం తెరపైకి..
- ఇంకా భారీగా మార్పులు జరుగొచ్చనే చర్చ

వివరాలు 2లో


### ఏప్రిల్ 24 నుంచి జూన్11 వరకు..

- తెలంగాణలో స్కూళ్లకు సమ్మర్ హాలిడేస్
- ఎండల తీవ్రత తగ్గకుంటే పొడిగించే అవకాశం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

భానుడి భగభగలకు తెలంగాణ అంతటా ఒంటిపూట బడులు కొనసాగుతున్న విషయం విదితమే. మార్చి 15 నుంచి రాష్ట్రమంతటా ఒంటిపూట బడులు అమలులోకి రాగా.. ఏప్రిల్ 23తో ముగుస్తాయి. ఇంతకీ తెలంగాణలోని స్కూళ్లకు వేసవి సెలవులు ఎప్పుడు అంటే.. ఏప్రిల్ 24 నుంచి అని ఇప్పటికే ప్రభుత్వాం డిక్లేర్‌చేసింది. ప్రస్తుతం అకడమిక్ఇయర్ చివరి ఎగ్జామ్స్‌జరగుతున్నాయి. ఇంటర్, టెన్త్ పరీక్షలు ముగిశాయి. ఇక మిగిలిన తరగతులకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఈ ఎగ్జామ్ ఫీవర్‌లో చాలామంది

మిగతా 2లో



## అన్నదాత చెంతకు గులాబీ బాస్

- చాలా రోజుల తర్వాత జనంలోకి..
- ద్విముఖ వ్యూహం అమలు చేయనున్న బీఆర్ఎస్
- పార్టీలో కొత్త జోష్ తీసుకొచ్చేలా ప్లాన్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రైతుల వద్దకు వెళ్లనున్నారు. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన చెందుతున్న రైతుల్లో ధైర్యం నింపేందుకు గులాబీ బాస్ స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. ఈ నేపథ్యంలో వివిధ జిల్లాల్లో నేరుగా అన్నదాతలతో మాట్లాడతారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆదివారం సూర్యాపేట, నల్గొండ, జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో పర్యటించి ఎండిపోయిన పంటలను పరిశీలిస్తారని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

### పూర్తి షెడ్యూల్ ఇదే..

ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. తొలుత జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అనంతరం అక్కడ ఎండిన పంటలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడుతారు. ఉదయం 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, అర్వపల్లి, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు చేరుకుని.. భోజనం అనంతరం 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిన పంటలు పరిశీలించి రైతులతో మాట్లాడుతారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి రోడ్డు మార్గంలో ఎర్రవెల్లికి చేరుకుంటారు. మరోవైపు, సాగునీరు లేక గ్రామాల్లో పంటలు ఎండిపోతున్నాయని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికే, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, జగదీష్ రెడ్డి సహా ఇతర కీలక నేతలు స్థానికంగా గ్రామాల్లో ఎండిన పంటలు పరిశీలించి రైతులను పరామర్శించారు.

# మాజీ ప్రధాని పీవీకి భారతరత్న ప్రదానం

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**
మాజీ ప్రధాని పీవీ నరసింహారావును కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న'తో సత్కరించిన సంగతి తెలిసిందే. ఈ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పతి ద్రౌపదీ ముర్ము హాజరై ప్రదానం చేశారు. దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్‌రావు ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తదితరులు హాజరయ్యారు.
పలు రంగాల్లో దేశానికి సేవలందించిన ఐదుగురు ప్రముఖులకు ఈ ఏడాది మూడు విడతల్లో 'భారత రత్న' ప్రకటించిన సంగతి తెలిసిందే. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్, బీజేపీ అగ్రనేత ఎల్.కె. అద్వానీ , మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌ను ఈ అత్యున్నత పురస్కారంతో గౌరవించారు. ఇందులో నలుగురికి మరణానంతరం ఈ అవార్డు లభించగా.. నేడు వారి కుటుంబసభ్యులకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. కర్పూరీ ఠాకూర్ తరఫున ఆయన కుమారుడు రామ్‌నాథ్, చౌదరీ చరణ్ సింగ్ తరఫున ఆయన మనుమడు జయంత్ సింగ్, స్వామినాథన్ తరఫున అవార్డును కుమార్తె నిత్యా రావు స్వీకరించారు. కాగా.. ఎల్‌కే అద్వానీ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అవార్డు ప్రదానోత్సవానికి హాజరుకాలేకపోయారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం అద్వానీ ఇంటికెళ్లి 'భారతరత్న' ను ప్రదానం చేయనున్నారు.

### తెలుగు ఠీవి.. మన పీవీ

తెలుగు ఠీవి అయిన పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని గడిచిన నెల 9న కేంద్రం ప్రకటించింది. దేశాన్ని మలుపు తిప్పిన నాయకుడిగా పీవీ నరసింహారావుకు ఈ దేశ ప్రస్థానంలో కీలకమైన స్థానం ఉంది. 1991లో దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు, ఆయన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఆర్థికరంగ నిపుణుడు డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా పీవీ నరసింహారావు నియమించారు. పండితుడు, రాజనీతిజ్ఞుడు అయిన పీవీ నరసింహారావు దేశానికి పలు హోదాల్లో సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ఎంపీగా, అసెంబ్లీ మెంబర్‌గా ఎన్నో ఏళ్లు బాధ్యతలు నిర్వర్తించారు. దేశం ఆర్థికంగా పురోగమించడానికి ఆయన దార్శనిక నాయకత్వం ఉపయోగపడింది. దేశాభివృద్ధికి పీవీ నరసింహారావు పటిష్ఠమైన పునాదులు వేశారు. సరళీకరణ విధానాలతో ప్రపంచ మార్కెట్లకు పీవీ తలుపులు తెరిచారు. భారత విదేశాంగ విధానానికి, భాషకు, విద్యారంగానికి ఆయన సేవలు అపారమైనవని భారత రత్న ప్రకటించిన సందర్భంగా ప్రధాని మోడీ కొనియాడారు.

# రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉండొద్దు

**మొదటిపేజీ తరువాయి**
మిలియన్ యూనిట్లు సరఫరా అత్యధిక రికార్డు కాగా.. ఈ ఏడాది 308.54 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డు నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్‌సరఫరా మెరుగుపడింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని ఆదేశించారు. బోర్ వెల్స్, బావులన్నింటినీ తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటిని వినియోగించుకోవాలని సూచించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. వేసవి కోసం ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటికి చేరేలా చూడాలని, అందుకు సరిపడేన్ని ట్యాంకర్లు సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## అరుణాచల్ ప్రదేశ్ లో 10 ఎమ్మెల్యేలు ఏకగ్రీవం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
అరుణాచల్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగక ముందే 10 ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అరుణాచల్‌లో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల ఉపసంహరణ గడువు ఇవాళ్టితో ముగిసింది. నామినేషన్‌ల గడువు ముగిసిన అనంతరం రాష్ట్రంలోని మొత్తం 60 స్థానాలకుగాను 10 స్థానాల్లో కేవలం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే ఉన్నాయి. ఆ పది మందిలో అందరూ బీజేపీ అభ్యర్థులే ఉన్నారు. దాంతో ఆయా నియోజకవర్గాల్లో వారు ఎమ్మెల్యేలుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఇలా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ, ఉప ముఖ్యమంత్రి చౌనా మెయిన్ కూడా ఉన్నారు. సీఎం ఖండూ ముక్తో అసెంబ్లీ స్థానం నుంచి, డిప్యూటీ సీఎం చౌనా మెయిన్ చౌఖామ్ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్‌లు వేశారు. ఇక ఏకగ్రీవంగా ఎన్నికైన మిగతా 8 మందిలో సగలీ అసెంబ్లీ స్థానం నుంచి రతు టెకీ, తాలీ నుంచి జిక్కీ టకో, తలిహా నుంచి న్యాటో దుకమ్, రోయింగ్ నుంచి ముట్చు మితి, జిరో హపోలీ నుంచి హేగ్ అప్పా, ఇటానగర్ నుంచి టెకీ కసో, బొండిలా నుంచి డోంగ్రు సియోంగియూ, హయులియాంగ్ నుంచి దసంగ్లూ పుల్ ఉన్నారు.

# వారసుల కోసమే జంపింగ్స్!




**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**
జంపింగ్ జపాంగ్స్ చాలా రకాలు ఉంటాయి. అధికారాన్ని రుచిమరిగి ప్రతిపక్షంలో అయిదేండ్లు ఉండడం ఇష్టంలేని నేతలు మొదటి రకం. మంచి కేడర్, ప్రజాభిమానం ఉన్న నేతలకు ప్యాకేజీలు ఆశ చూపి లాక్కోవడం రెండో రకం. నిజాయతీ ఉండే నేతలు ఈ ఆఫర్‌ను తిరస్కరిస్తారు. లేనివాళ్లు కనీస ఆలోచన లేకుండా జంప్ చేస్తారు. ఇక మూడోరకం నేతల్లో కేసుల భయం ఎక్కువ. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ ఆ పార్టీలోకి వెళ్లిపోడానికి సిద్ధంగా ఉంటారు. లేకపోతే తన పాత కేసులు బయటకు తీస్తారనేది వారి భయం. ఇంకొందరు వ్యాపార లావాదేవీల దృష్ట్యా అధికార పార్టీలకు దాసోహం అంటారు. మరికొందరు పదవులు రాక.. అలిగి పార్టీలు మారతారు. తెలంగాణలో 'ఫ్యామిలీ పాలిట్రిక్స్' ట్రెండ్ కొనసాగుతోంది. అది పక్కాగా ఫ్యామిలీ ప్యాకేజీలతో పార్టీలు మారుతున్న నయా ట్రెండ్. దేశ రాజకీయాల్లో వారసత్వం కామన్ అయిపోయినా.. తెలంగాణలో ఆ వారసత్వాన్ని కాపాడుకోవడం కోసం పొలిటికల్‌కెరియర్‌ను కూడా పణంగా పెడుతున్నారు. ఒకరు కూతురు, మరొకరు కొడుకు , ఇంకొకరు భార్య .. ఇలా కుటుంబ సభ్యుల రాజకీయ అరంగేట్రం కోసం, పదవుల కోసం సుదీర్ఘ రాజకీయాన్ని ఆయా పార్టీల చేతిలో పెడుతున్నారు. రాజకీయ వారసత్వం కోసం కొడుకులు, కూతుళ్ల పదవుల కోసం ఏ పార్టీలోకి వెళ్లడానికైనా, ఎలాంటి విమర్శలు ఎదుర్కోవడానికైనా ప్రస్తుత సీనియర్ పొలిటికల్ లీడర్స్ సిద్ధపడుతున్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలను గమనిస్తే.. ఇంకా చాలానే జరిగేలా కనిపిస్తున్నాయి.
నెల రోజులుగా రాష్ట్రంలో 4 కుటుంబాలు పార్టీలు మారాయి. ఆ నాలుగు కుటుంబాలు కూడా రాజకీయ వారసత్వం కోసం కుటుంబ సభ్యులకు పార్టీలు మారిన పరిస్థితి. మొదటగా పట్నం మహేందర్ రెడ్డి ఆయన భార్యకు ఎంపీ టికెట్ కోసం బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రె



స్‌లో చేరిపోయారు. తమ్ముడు పార్టీ మారకపోయినా.. భార్య కోసం ఆయన ఎమ్మెల్సీ పదవిలో ఉన్న ఆయన మూడు రంగుల కండువా కప్పుకోకుండా, భార్య సునీత మహేందర్ రెడ్డితో కాంగ్రెస్ కండువా కప్పించారు. ఇప్పటికే వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్‌గా ఉన్న సునీత మహేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ టికెట్ కట్టబెట్టింది. భార్య ఎంపీ టికెట్ కోసమే ఆయన రెండుసార్లు మంత్రిగా అవకాశం ఇచ్చిన బీఆర్‌ఎస్‌ను వీడారు.
తాజాగా పార్టీ మారిన మరో సీనియర్ నేత కే. కేశవరావు. 50 ఏండ్ల రాజకీయ అనుభవం ఉన్న కేశవరావు. రాజకీయ ప్రస్థానం మొత్తం కాంగ్రెస్ పార్టీ కానీ ఉద్యమ సమయంలో ఆయన అప్పటి టీఆర్‌ఎస్‌లో చేరారు. గత పదేండ్లుగా ప్రభుత్వంలో కీలకంగా ఉంటూ కేసీఆర్‌సన్నిహితుడిగా రాజ్యసభ ఎంపీగా కొనసాగుతున్నారు. గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ కూడా కేకేకు రాజ్యసభ, ఆయన కొడుకుకు కార్పొరేషన్ చైర్మన్, ఆయన కూతురుకి హైదరాబాద్ మేయర్‌గా అవకాశం కల్పించారు. మొత్తంగా కేసీఆర్ తర్వాత కుటుంబ మొత్తానికి పదవులు సంపాదించిన వ్యక్తి కేకే ఒక్కరే.. ప్రస్తుతం కూడా తిరిగి మళ్లీ కుటుంబ పదవుల కోసమే 84 ఏండ్ల వయస్సులోనూ.. కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.
ఇప్పటికే కేకే కూతురు గద్వాల్‌విజయలక్ష్మి జీహెచ్‌ఎంసీ మేయర్‌గా ఉన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేస్తుండడంతో ఆ స్థానం ఖాళీ అయ్యే అవకాశం కనిపిస్తోంది. కాంగ్రెస్‌లో చేరితే ఖైరతాబాద్ నుంచి విజయలక్ష్మిని పోటీలోకి దింపే అవకాశం ఉంటుందని కేకే భావించారని తెలుస్తోంది. అందుకే పార్టీ మారినట్లు చర్చ జరుగుతోంది. అయితే కేకేతో పాటు కూతురు విజయలక్ష్మి కాంగ్రెస్ కండువా కప్పుకున్నా.. కొడుకు విప్లవ్‌మాత్రం బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నారు. బొంతు రామ్మోహన్‌కూడా ఆయనకు, సతీమణికి ఎవరికి టికెట్ ఇచ్చినా సరే అనే కోణంలోనే పార్టీ మారారు.
ఇక ఇటీవల పార్టీ మారిన మరో సీనియర్ నేత కడియం శ్రీహరి. టీడీపీ హయాంలో మంత్రిగా పనిచేసి.. తెలంగాణ వచ్చాక టీఆర్‌ఎస్‌లో చేరి డిప్యూటీ సీఎంగా పనిచేశారు. నిన్న మొన్నటి వరకు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేసిన కడియం తీరా చూసేసరికి ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. ఆయన కూతురుకు ఇప్పటికే బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ నుంచి ఎంపీగా టికెట్ కేటాయించింది. అయినా అధికార పార్టీ నుంచి పోటీ చేస్తే గెలుపు ఈజీ అనుకున్న కడియం, వెంటనే పార్టీ మారి కాంగ్రెస్ నుంచి ఎంపీ స్థానం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కూతురు కావ్య రాజకీయ ఆరంగ్రేటం కోసమే ఆయన సుదీర్ఘ రాజకీయాల్లో.. ఎప్పుడు లేనన్ని విమర్శలు ఎదుర్కొంటూ కూడా పార్టీ మారేందుకు రెడీ అవుతున్నారు.
నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు కూడా కొడుకు భరత్ కోసం బీజేపీలో చేరిపోయారు. కావాలంటే బీఆర్‌ఎస్ పార్టీలోనే టికెట్ ఇస్తానన్న, తిరస్కరించి మరి ఆయన పార్టీ మారారు. అటు బీజేపీ కూడా ఆయనకు నాగర్ కర్నూల్ సీటును కేటాయించింది. భరత్ పొలిటికల్ ఫ్యూచర్ కోసమే ఆయన పార్టీ మారారు అనేది స్పష్టంగా అర్థమవుతున్న విషయం. ఇక ఇదే బాటలో మరి కొంతమంది మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్నట్లుగా తెలుస్తోంది.



## ప్రచారం చేస్తాం..పార్లమెంటుకు పంపుతాం

- నీలం మధుకు పెరుగుతున్న మద్దతు
- భారీగా తరలివస్తున్న కాంగ్రెస్ శ్రేణులు, సబ్బండ వర్గాలు

**పటాన్ చెరు,విశాలభారతి:**
మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. మెదక్ పార్లమెంట్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి ఆయనకు కలిసి మద్దతు తెలుపుతున్నారు. స్వచ్ఛందంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటాం.. భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపుతామని భరోసానిస్తున్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సబ్బండ కుల సంఘాలు, మహిళలు పెద్ద ఎత్తున నీలంకు మద్దతు తెలుపుతున్నారు. చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వస్తున్నారు. సబ్బండ వర్గాల మద్దతుతో బీసీ బిడ్డకు పార్లమెంట్ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ ఓటు వేసి గెలిపిస్తారన్నారు ప్రజల కష్టాలు తెలిసిన నీలం మధు లాంటి వ్యక్తి పార్లమెంటుకు వెళ్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తామంతా స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేసి నీలం మధు ముదిరాజ్ ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి

**విశాల భారతి, సిటీ బ్యూరో:**
కాంగ్రెస్ పార్టీలో జోష్ మరింత పెరిగింది. చేరికల పర్వం కొనసాగుతుండటంతో ఆ పార్టీ నేతల్లో ఉత్సాహం నెలకొంది. కాంగ్రెస్ గేట్లు ఎత్తేశాం అని.. రేవంత్ రెడ్డి చెప్పడంతోనే.. ఆ పార్టీలోకి ఒక్కసారిగా చేరికల పర్వం మొదలైంది. ముఖ్యంగా హైదరాబాద్ ప్రాంతంలో చేరికలపై దృష్టిసారించిన సీఎం.. ఆ దిశగా ప్రయత్నాలను మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే శనివారం జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరారు. టీపీసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షి, టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో శనివారం విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా విజయలక్ష్మికి పార్టీ కండువా కప్పి మున్షి, రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. అయితే, కాంగ్రెస్‌లో విజయలక్ష్మి తండ్రి కే కేశవరావు (కేకే) చేరికపై ఇంకా క్లారిటీ రాలేదు. ఆయన రాజ్యసభ పదవీకాలం రెండేళ్లు ఉండటంతో చేరికపై డైలమాలో ఉన్నట్లు చెబుతున్నారు. శుక్రవారం రేవంత్ రెడ్డిని కలిసిన కేకే.. సోనియా గాంధీ సమక్షంలోనే కాంగ్రెస్‌లో చేరుతానని చెప్పారు. ఇదిలాఉంటే.. కడియం శ్రీహరి, ఇంద్రకరణ్ రెడ్డి.. తదితరులు చేరేందుకు కూడా మూహుర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తలతో కడియం శ్రీహరి భేటీ అయ్యారు. హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో సమాలోచనలు జరుపుతున్నారు. పార్టీలోకి రావాలని కాంగ్రెస్ తనను ఆహ్వానించిందని కడియం శ్రీహరి చెప్పారు. భవిష్యత్ కార్యాచరణను కార్యకర్తలు తనకే వదిలేశారని కడియం వివరించారు. సాయంత్రం మీడియా సమావేశంలో అన్ని వివరాలు చెప్తానని కడియం శ్రీహరి తెలిపారు. మరోవైపు కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి రాకను స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ సింగాపురం ఇందిర పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. 40 ఏళ్లు కాంగ్రెస్‌ను వ్యతిరేకించిన వ్యక్తిని ఎలా పార్టీలో చేర్చుకుంటారని ఆమె ప్రశ్నించారు.





## ఘనంగా ముగిసిన శిక్షణ తరగతులు

- పాల్గొన్న పీజీ, పీహెచ్డీ విద్యార్థులు

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రో.టి.నవనిత రావు, సిఎఫ్ ఆర్డీ వారి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఓయూ సి ఎఫ్ ఆర్డీ కార్యలయం (PTNRCFRD) లో "యచ్ పిఎల్ సి , యువి విజుబుల్ స్పెక్ట్రోస్కోపీ మరియు ఎఫ్ టి ఐ ఆర్ టెక్నిక్స్ "అనే అంశం పై డిబిటి బిల్డర్ వారి ఆర్థిక సహకారంతో కొనసాగుతున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ మూడు రోజుల శిక్షణ తరగతులలో పాల్గొన్న వారికి హై పెరఫార్మెన్సు లిక్విడ్ క్రోమాటోగ్రఫీ (HPLC), యువి, విజుబుల్ స్పెక్ట్రోస్కోపీ మరియు ఫోరియర్ ట్రాన్స్‌ఫార్మ్ ఇన్‌ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ (FTIR) పద్ధతులపై శిక్షణ అందజేశారు. విద్యార్థులను వారి విద్యా మరియు వృత్తిపరమైన ప్రయత్నాలకు అవసరమైన నైపుణ్యాలు మరియు పరిజ్ఞానం అందజేశారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఓయూ యూజీసీ స్టాఫ్ కాలేజ్ డెరైక్టర్ ప్రొ. స్మితా సి పవార్ మాట్లాడుతూ. సాంకేతిక నైపుణ్యాలు మరియు శిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథి, న్యూ ఢిల్లీ జె ఎన్ యు స్కూల్ ఆఫ్ ఫిజికల్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్. రాజు చౌహాన్ మాట్లాడుతూ. రసాయన పరిశోధన యొక్క ప్రాముఖ్యత మరియు సాంకేతిక నైపుణ్యాలను పొందడంలో ముఖ్యమైన అంశాలపై వివరించారు. ఓయూ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్.పి. మురలీధర్ రెడ్డి ఆధ్వర్యంలో హాజరైన వారు సైంటిఫిక్ సెషన్‌లలో మరియు ప్రాక్టికల్ ట్రైనింగ్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమ కన్వీనర్ మరియు PTNRCFRD డైరెక్టర్, ప్రొఫెసర్ సందీప్త బూర్గుల, వర్క్‌షాప్‌కు హాజరైన వారిని అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆమె చెప్పారు. PTNRCFRD లో ప్రైవేట్ సంస్థలతో పోల్చితే తక్కువ ఫిజు తో విలువైన అభ్యాస అవకాశాలను అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. ఈ శిక్షణ తరగతులో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని.. నందమూరి సుహాసిని శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఏప్రిల్ 24 నుంచి జూన్11 వరకు..

**మొదటిపేజీ తరువాయి**
స్టూడెంట్లు వేసవి సెలవులు కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తారు. ఇక వారి కోసం ప్రభుత్వ గుడ్ న్యూస్ చెప్పింది. మరోవైపు ఏప్రిల్ నెలాఖరు నుంచి పార్లమెంట్ ఎన్నికలు మొదలుకానున్నాయి. దీంతో పార్లమెంట్ ఎన్నికలు మొదలు అయ్యేలోపే.. స్టూడెంట్లకు పరీక్షలు ముగిసేలా చేసి, వేసవి సెలవులు ప్రకటించాలని విద్యాశాఖ యోచిస్తోంది. ఏప్రిల్ 25 నుంచి జూన్ 10 లేదా 11 వరకు వేసవి సెలవులు ఉండనున్నట్టు తెలుస్తోంది.ఈ పరంగా చూస్తే మొత్తంగా తెలంగాణ స్కూల్స్‌కి 45 రోజులు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఒకవేళ ఎండల తీవ్రత ఎక్కువైతే.. ఈ సెలవులు పొడిగించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందట.



# వాళ్లను తీసుకురా.. ప్రమాణం చేద్దాం




- భాగ్యలక్ష్మి టెంపుల్‌వద్ద అమ్మవారి సాక్షిగా..
- మహేశ్వర్‌రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి సవాల్
- మంత్రి పదవి కోసం కాంగ్రెస్‌లోకి వస్తనలేదా?
- మాకే మెజారిటీ ఉందంటే వెళ్లిపోయినవ్..
- నల్గొండ జిల్లాకు రావడానికి కేసీఆర్‌కు సిగ్గుందా?
- ఏ ముఖం పెట్టుకుని వస్తాడంటూ ఘాటు వ్యాఖ్యలు
- నల్గొండ ఎంపీగా కాంగ్రెస్‌అభ్యర్థి గెలుపు ఖాయం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి ఆక్షేపించారు. అసలు మీ తమ్ముడు మీతో టచ్‌లో ఉన్నారో లేదో తెలుసుకోవాలని మంత్రిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వెంకట్‌రెడ్డి తో పాటు ఐదుగురు మంత్రులు బీజేపీ హైకమాండ్‌తో టచ్‌లో ఉన్నారని చెప్పారు. తమ ఎమ్మెల్యేల్లో ఒక్కరిని ముట్టుకున్నా.. 48 గంటల్లో ప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యానించారు.
మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. "మహేశ్వర్‌రెడ్డి నాపై చేసిన వ్యాఖ్యలు సత్యదూరం. తప్పుడు ఆరోపణలు చేయడం ఆయనకే చెల్లింది. మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌లో చేరుతానని అడిగారు. మాకే మెజార్టీ ఉంది.. అవసరం లేదని చెప్పా. పార్టీలో చేర్చుకోలేదని మనసులో పెట్టుకొని ఏదేదో మాట్లాడుతున్నారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, గడ్కరీ వద్దకు వెళ్లి ఏదో చెప్పానని అంటున్నారు. మహేశ్వర్‌రెడ్డికి నేను సవాల్ చేస్తున్నా. వారిద్దరిని తీసుకొనిరా.. భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ప్రమాణం చేద్దాం'' అని ఛాలెంజ్ చేశారు.
బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రేపటి నుండి జిల్లా పర్యటనకు శ్రీకారం చుట్టున్నారు. నీళ్లు లేక ఎండిపోయిన పంటలను, ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడనున్నారు. ఇందులో భాగంగా కేసీఆర్ నల్లగొండ, సూర్యపేట, జనగాం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ నల్లగొండ పర్యటనపై ఆ జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కరువు వచ్చిందని మండిపడ్డారు. కేసీఆర్ ఏ ముఖం పెట్టుకుని నల్లగొండకు వస్తారని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో పర్యటించడానికి కేసీఆర్‌కు సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు పథకాలు అమలు చేశామని స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ స్థానానికి బీజేపీ, బీఆర్‌ఎస్‌తో పోటీనే లేదని అన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలువబోతుందని జోస్యం చెప్పారు.



# రీ సేల్ ట్రెండ్

- సిటీలో రీసేల్ ప్రాపర్టీలపై ఆసక్తి
- రూ.40లక్షల లోపు ఇళ్లను అడిగేవారు ఎక్కువ
- అవుట్ స్కర్ట్ ఏరియాల్లోనూ గిరాకీ
- నిర్మాణ ప్రాజెక్టులతో సమానంగా రీసేల్ క్రయవిక్రయాలు
- మరో ఆరు నెలల వరకు ఫుల్ డిమాండ్

**విశాలభారతి, హైదరాబాద్ :**

ఇటీవల కాలంలో తర్వాత జనాల ఆలోచన విధానంలో మార్పులు వచ్చాయి. ఒకప్పుడు అద్దెకున్న పట్టించుకోని జనాలు.. ఇప్పుడు తక్కువ విస్తీర్ణంలో ఉండే చిన్న ఇంటినైనా కొనుగోలు చేయాలని చూస్తున్నారు. సొంతింటి కలపై జనాలకు ఆసక్తి కంటే అవసరం ఏర్పడటంతో... రీ సేల్ ఇళ్లను కోసం వెదుకుతున్నారు. ముఖ్యంగా కొత్త ఇంటి కోసం భారీ మొత్తంలో ఖర్చు చేయడం కంటే... ఉన్నఫళంగా తక్కువ ఖర్చులో, అందుబాటులో ఉన్న బ్యాంకింగ్ వంటి సంస్థలిచ్చే లోన్ సదుపాయాలతో సొంతింటి కలలను సాకారం చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో నగరంలో కొత్త ప్రాజెక్టుల ధరలు పెరగడంతో కలల సౌధాల కోసం వెదుకుతున్నారు. తాజాగా వెల్లడైన ఓ అధ్యయనం ప్రకారం శరవేగంతో అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, టైర్2 సిటీల్లోనూ ఈ తరహా ట్రెండ్ ఊపందుకుందని తేలింది. పెరిగిన నిర్మాణ వ్యయభారం, భూముల ధరలు కూడా కొత్త ఇండ్ల కంటే పాత ఇండ్లకు ఆదరణ పెరగడానికి కారణాలు చెబుతున్నారు. గడిచిన ఆరు నెలల కాలంగా ఎన్నికల నేపథ్యంలో కొత్త ప్రాజెక్టుల తరహాలోనే రీసేల్ ప్రాపర్టీల క్రయవిక్రయాలు జరగడమే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు. ఇందుకు కోర్ సిటీతోపాటు కాస్తా సిటీకి దూరంగా ఉండి మెరుగైన రవాణా సదుపాయాలు, రోడ్డు, మెట్రో, ఎంఎంటీఎస్ వంటి సౌకర్యాలను పరిగణనలోకి తీసుకుని మార్కెట్ ధరల కంటే తక్కువ దొరికే ప్రాజెక్టులను కొనుగోలు చేస్తున్నారు. దీనికి సిటీ సెంటర్‌లో దొరికే ఇళ్ల కోసమే చూడకుండా శివారు ప్రాంతాలైన ఫర్వాలేదు కాస్తా తక్కువ ధరలో ఇంటిని కలిగి ఉండటం ఉత్తమమనే భావనలో ఉన్నారు. దీంతో గడిచిన ఏడాది కాలంగా రీ సేల్ బిజినెస్ వ్యవహారాలు ఊపందుకున్నాయని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అంటున్నారు.

ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం సిటీకి వచ్చిన వారే సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. దీంతో కోర్ సిటీతోపాటు శివారు ప్రాంతాలు కూడా శరవేగంగా జనాభా పెరగడంతో, అందుకు తగినట్లుగా మౌలికవ వసతులు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. పిల్లల చదువు, ఉద్యోగ అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఇక్కడే స్థిరపడేందుకు మొగ్గు చూపుతున్నారు. సొంతూరిలో స్థిర, చరాస్తులు ఉన్నా... ప్రసతుత అవసరాల దృష్ట్యా హైదరాబాద్ సిటీలో సొంత ఇళ్లు ఉండాలని ఆలోచనతో కొత్తగా కట్టిన ప్రాజెక్టులైనా... లేదా పాత అపార్టుమెంట్లలో ఉండే రీసేల్ ప్రాపర్టీల కోసం ఆసక్తి చూపుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. ఇక కరోనా సమయంలో అద్దెకు ఉండేవారిని ఖాళీ చేయించడం, సొంతూళ్లకు వెళ్లిపోవడం కారణంగా నగరంలో ఉన్న ప్రాపర్టీలను అప్పటి ఆర్థిక అవసరాల నిమిత్తం విక్రయించారు. అదేవిధంగా వర్క్ ఫ్రం హోం విధానంతో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సొంతింటి కలను పాత ఇళ్లతోనైనా నెరవేర్చుకుంటున్నారు. భారీ మొత్తంలో ఒకేసారి ఇన్వెస్ట్ చేయలేని వారంతా తక్కువ బడ్జెట్‌లో, ఆర్థిక భారం కాకుండా ఉండేలా ప్రణాళికలు వేసుకుని సొంతింటిని కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఏడాది కాలంగా నగరంలో రీసేల్ బిజినెస్ మెరుగుపడిందని రియల్ వర్గాలు చెబుతున్నాయి.

## బడ్జెట్ హోమ్స్‌పై ఆసక్తి...

సొంతింటి కోసం ఆర్థికంగా భారం కాకుండా చూసుకుంటూనే... తక్కువ బడ్జెట్‌లో ఉంటే ఇంటికి యజమానులు అవుతున్నారు. కొత్త ఇంటిని కొనుగోలు చేయాలంటే ప్రస్తుతం సిటీలో ఉన్న రియల్ మార్కెట్ ధరల ప్రకారం చదరపు అడుగుకు రూ. 5వేలకు పైనే ఉంది. అదే రీ సేల్ ఇళ్లను కొనుగోలు చేయడం వలన రూ. 1500 నుంచి రూ. 4500వేల ధర లెక్కన కొనుగోలు చేస్తున్నారు. ఇక ఓపెన్ ఫ్లాట్లలోనే ఇదే తరహా ట్రెండ్ నడుస్తుండగా.. కొత్తగా నిర్మించిన, డెవలప్ చేసిన ప్రాజెక్టుల ధరలు ప్రస్తుత మార్కెట్‌కు సమానంగా ఉండటంతో... తక్కువ ధరలో ఉండే స్థిరాస్తులను సొంతం చేసుకుంటున్నారు. ఈ లెక్కన రూ. 35లక్షల నుంచి రూ. 45లక్షల లోపు ఉండే ఇండ్లకు ప్రస్తుతం నగరంలో విపరీతమైన డిమాండ్ ఉంది. కరోనా సమయంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం కొంతమంది చాలా ఇబ్బంది పడ్డారు. అలాంటి వారు స్థిరాస్తులను విక్రయించుకుని ఆర్థిక అవసరాలను తీర్చుకోవడంతో గడిచిన కొంత కాలంగా నగరంలో రీసేల్ ట్రెండ్ నడుస్తోంది. ఇక ఉన్న ఇళ్లను అమ్ముకుని సొంతూళ్లుకు వెళ్లిన వారు కొందరైతే... ఫ్లాట్లలో ఉండటం ఇష్టం లేనివారు ఇండింపెండెట్ ఇళ్ల వైపు కన్వర్ట్ అయ్యారు. ఇలా నగరంలో రీసేల్ ప్రాపర్టీలకు డిమాండ్ రావడానికి కారణమైంది. ఈ క్రమంలో రానున్న రోజుల్లో మార్కెట్ మరింత పెరిగే అవకాశం ఉంటుందని భావించి తక్కువ ధరలో దొరుకుతున్న ఈ టైంలోనే కొనేసుకుంటే.. భవిష్యత్ అవసరాలను దృష్ట్యా విక్రయించుకునే వెసులుబాటు కోసం చూస్తున్నారు.

## సిటీ నుంచి శివారు వరకు...

వాస్తవానికి ఒకప్పుడు పనిచేసే చోటుకు దగ్గరగా, రాకపోకలుగా వీలుగా ఉండే ప్రాంతాలను చూసుకుని మరీ నివాస స్థలాలను ఎంపిక చేసుకునేవారు. దీంతో సిటీ సెంటర్లో ఉండే ఏరియాలకు భారీగా డిమాండ్ ఉండేది. కానీ విస్తరించిన నగరంతోపాటు పెరిగిన మౌలిక వసతులు, రవాణా సౌకర్యాలు, షాపింగ్ మాల్స్ వలన శివారు ప్రాంతాల్లోనూ కమర్షియల్ యాక్టివిటీ ఊహించనీ స్థాయిలో పెరిగింది. కోర్ సిటీకి ఏమాత్రం తీసిపోని విధంగా మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయి. దీంతో సిటీ నుంచి శివారు ప్రాంతాల వరకు ఒకే తీరుగా మార్కెట్ పెరగడంతో రియల్ వ్యాపారానికి ఫుల్ గిరాకీ ఏర్పడింది. అయితే కరోనా తర్వాత సిటీ నుంచి శివారు ప్రాంతాల్లోనూ ఉండేందుకు కూడా జనాలు ఆసక్తి చూపడంతో... బాచుపల్లి, ప్రగతి నగర్, పటాన్ చెరు, సుచిత్ర, దుండిగల్, కీసర, ఎల్బీ నగర్, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, పుప్పాలగూడ వరకు రియల్ వ్యాపారం విస్తరించింది. అయితే అక్కడి భూముల ధరలను బట్టి ఫ్లాట్లు దొరుకుతున్నాయి. సిటీ శివారు ప్రాంతాల వరకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో రూ. 30 నుంచి రూ. 50 లక్షల బడ్జెట్లో ఉండే ఉండే స్థిరాస్తులను చూసుకొని సిటీకి దూరంగా ఉన్నా వెళ్లేందుకు మొగ్గుచూపుతున్నారు.





## ఆన్‌లైన్‌లోనూ జోరుగా విక్రయాలు..

గడిచిన ఆరు నెలలుగా రీ సేల్ మార్కెట్ స్థిరంగానే కొనసాగుతున్నది. కొత్త ఇండ్లు కొనుగోలు చేసే క్రమంలో ఉండే ఆంక్షలు, రీ సేల్ ఇళ్లకు పెద్దగా ఉండకపోవడంతో న్యూ సేల్ కంటే రీ సేల్ మార్కెట్ మెరుగ్గానే ఉందని రియల్టర్లు చెబుతున్నాయి. ఇక వెబ్‌సైట్లు, ఇంటర్నెట్ ఆధారిత మాధ్యమాల్లోనూ రీ సేల్ ప్రాపర్టీల గురించి వెదికే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆన్‌లైన్ వేదికగా క్రయవిక్రయాలు నిర్వహించే మ్యాజిక్ బ్రిక్, నో బ్రోకర్, ప్రాపర్టీ 99, ప్రాప్ టైగర్ లాంటి సంస్థల నివేదికలు చెబుతున్నాయి. అయితే నగరంలో ఇప్పటికీ చాలా ప్రాపర్టీలకు పీటీఐఎన్(ప్రాపర్టీ ట్యాక్ ఇండెక్స్ నెంబర్) లేకపోవడంతో ఇబ్బందులు, మారిన నిబంధనలు, ప్రమాణాల ప్రకారం బిల్డింగ్ లేకపోవడంతో కొంత రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఈ క్రమంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం బిల్డింగ్ అనుమతుల ప్రక్రియను ఆధునీకరించడంపై దృష్టి సారించడం, ఎల్ఆర్ఎస్ నోటీఫికేషన్ విడుదల చేయడం, ధరణిలో మార్పులు చేస్తూనే భవన నిర్మాణ రంగాన్ని మరింత ప్రోత్సహించేలా చర్యలు చేపడుతుండటంతో రీసేల్ సెగ్మెంట్‌లో మరికొంత కాలం మార్కెట్ ఉంటుందని చెబుతున్నారు. ఇక మరో మూడు నెలల వరకు ఎన్నికల హడావుడి దృష్ట్యా కొత్త ప్రాజెక్టులు మార్కెట్లోకి వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. ఈ క్రమంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల కంటే ఇప్పటికిప్పుడూ గృహ ప్రవేశానికి అనువైన ఇంటిని, లేదా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలైన ఓపెన్ ప్లాట్లను కొనుగోలు చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు.




## జీఎస్టీ లేకుండా, ఈఎంఐ భారం కాకుండా..

వాస్తవానికి రీ సేల్ ఇళ్లను కొనుగోలు చేయడానికి కొన్ని కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు అమీర్‌పేట్ వంటి ఏరియాలో రెసిడెన్షియల్ ఫ్లాట్ కొత్తది కొనాలంటే... ప్రస్తుతం మార్కెట్ రేటు ప్రకారం 1500 చ. అడుగుల విస్తీర్ణంలో ఉండే డబుల్ బెడ్రూం ఇంటికి రూ. కోటి 20 లక్షల నుంచి రూ. కోటిన్నర వరకు నిర్మాణంలోని సౌలతులను బట్టి ధర ఉంది. అదే ఐదారేళ్ల కిందటి ఇంటిని కొనుగోలు చేస్తే రూ. 80 లక్షల నుంచి రూ. 1.10 కోట్లతో డీల్ క్లోజ్ చేసుకునే వెసులుబాటు ఉండటం, ఇక అదనపు జీఎస్టీ భారం తప్పనుండగా, ఈఎంఐ భారం కూడా 20శాతం మేర తగ్గుతుండటంతోనే రీసేల్ ప్రాపర్టీలని కొనుగోలు చేస్తున్నారు. ఇక నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను తీసుకుందామంటే... ప్రాపర్టీ చేతికి వచ్చేంత వరకు కొనుగోలుదారులు ఎదురుచూడాల్సిన పరిస్థితి, ఇందులోనూ బిల్డర్లు చేతులు ఎత్తివేసిన సంఘటనల నేపథ్యంలో ఒకేసారి భారీ మొత్తంలో వెచ్చించి సొంత ఇంటిని కొనుగోలు చేయడం కంటే... పాత ఇంటితో కొంతకాలం నెట్టుకు రావడమే మంచిదనే భావనకు వచ్చారు. ముఖ్యంగా పేద, ఎగువ మధ్యతరగతికి చెందిన వర్గాలు ఇదే తరహా ఆలోచనలతోనే సొంత ఇంటి కంటే పాతదైనా... కాస్తా మంచి ఇంటీరియర్, నిర్మాణంలో నాణ్యత కలిగిన ప్రాపర్టీలను చూసి ఎంపిక చేసుకుంటున్నారు. అదేవిధంగా నగరంలో రెడీ టూ మూవ్ ప్రాజెక్టుల ధరలు విపరీతంగా ఉండటంతోనే ఈ తరహా రీసేల్ ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తున్నారని చెబుతున్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- పార్లమెంట్‌ఎన్నికల్లో సత్తా చాటాలి
- కేసీఆర్‌తప్పిదాల వల్లే సాగునీటి కష్టాలు
- కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరాజేందర్‌రెడ్డి
- కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని వెల్లడి

**విశాల భారతి, పాలకుర్తి:**

పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే కాంగ్రెస్‌పార్టీ ధ్యేయమని కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రాయపర్తి మండలం కొలన్ పల్లి గ్రామం నుంచి భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్‌నాయకులు, క్యాడర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీఏసీ డైరెక్టర్, గ్రామ అధ్యక్ష కారుదర్శులు, యూత్ అధ్యక్ష కార్యదర్శులు, సోషల్ మీడియా వారియర్స్ వారితో పాటు 50 మంది బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. 'రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి, అందరూ కలిసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీ తీసుకురావాలి. అందర్నీ కాపాడుకునే బాధ్యత మాది, ఎవరు అధైర్యపడొద్దు, అండగా ఉంటాం' అని ఝాన్సీరెడ్డి పార్టీ శ్రేణులు, కొత్తగా చేరేవారిలో ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ప్రెసిడెంట్ ఆమ్యా నాయక్, మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పార్టీ ముఖ్యనాయకులు, గ్రామ పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



### దేవరుప్పల మండలంలో..

దేవరుప్పల మండలంలోని ఆయా గ్రామాల బీఆర్‌ఎస్‌నాయకులు, మూకుమ్మడిగా రాజీనామాలు చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పల కాపాడుకుంటామని ఝాన్సీరెడ్డి అన్నారు. మాజీ సీఎం , బీఆర్‌ఎస్‌చీఫ్ కేసీఆర్ దేవరుప్పుల పర్యటన సందర్భంగా బీఆర్‌ఎస్‌పార్టీకి భారీ షాక్ తగిలింది పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 16 గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామస్థాయిలో బీఆర్ఎస్‌ముఖ్యనాయకులు, కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. దాదాపు వివిధ గ్రామాలకు చెందిన 300 మంది కాంగ్రెస్‌పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన గులాబీ శ్రేణులు ఆ పార్టీకి రాజీనామా చేసి హస్తం గూటికి చేరుతున్నార న్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లనే సాగునీరు అందక పంటలు ఎండిపోయాయి. పార్లమెంటు ఎన్నికల్లో మరో మారు రైతులను మోసం చేసి లబ్ధి పొందేందుకు కెసిఆర్ దేవరుప్పుల పర్యటన చేస్తున్నాడని ఆరోపించారు. బిఆర్ఎస్ తప్పిదాల వల్ల పంటలు ఎండిపోయిన రైతులను పరామర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య చిచ్చు పెట్టేందుకు బిఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని, కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలలో పాలుపంచుకుంటు ముందుకు వెళ్తున్నారని, అదేవిధంగా స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న సామాజిక కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే దిశలో నేను పనిచేస్తున్నానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ ముందున్న కర్తవ్యం అన్నారు. కొంతమంది కండ్లులేని కబోదుల విమర్శలు చేస్తున్నారని, వారి విమర్శలను కుట్రలను పట్టించుకోబోమన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీని ఖాళీ చేయడమే లక్ష్యమన్నారు. కష్టపడ్డ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించి లక్ష మెజారిటీని తీసుకోరావడానికి కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు



# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం

**పటాన్ చెరు,విశాలభారతి:**

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు రవి చారి, అడ్వకేట్ దిలీప్ ఆర్థిక సాయం అందజేశారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధి ఫేస్-2లోని విద్యుత్ నగర్ సొసైటీలో పనిచేస్తున్న రమణమ్మ మనవరాలు పూజిత పెళ్లి కోసం వారు తన వంతు సహాయంగా 10,000 రూపాయలు అందజేసి మంచి మనసును చాటుకున్నారు.

# 10 యూట్యూబ్ చానళ్లకు కేటీఆర్ నోటీసులు

- తమ కుటుంబాన్ని టార్గెట్ చేశారని ఆరోపణ
- నీచమైన ప్రచారం చేస్తున్నారంటూ మండిపాటు
- కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారంటూ ఫైర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పలు టీవీ ఛానళ్ళతో పాటు యూట్యూబ్, సోషల్ మీడియా సంస్థలకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. కేవలం తనను, తన కుటుంబాన్ని బద్నాం చేయాలని అసత్య ప్రచారాలను, కట్టు కథలను ప్రచారం చేస్తున్న 10 టీవీ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియా సంస్థలకు కేటీఆర్ శనివారం (మార్చి 30న) లీగల్ నోటీసులు పంపించారు. తనతో పాటు తన ఫ్యామిలీకి నష్టం కలిగించాలన్న దురుద్దేశంతోనే ఈ చానళ్ళు, మీడియా సంస్థలు దుష్ప్రచారం చేస్తున్నాయని కేటీఆర్ తన లీగల్ నోటీసులో పేర్కొన్నారు. అసలు తమకు సంబంధమే లేని అనేక అంశాల్లో తమ పేరును, తమ ఫోటోలను వాడుకుంటూ అత్యంత హీనమైన తంబ్ నెయిల్స్ పెడుతున్న ఛానళ్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### చట్ట ప్రకారం శిక్ష ఎదుర్కొక తప్పదు

తమను ఇబ్బందులకు గురి చేయాలన్న కుట్రలో భాగమైన వారు చట్ట ప్రకారం శిక్ష ఎదుర్కొనక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పటికైనా తమకు, తమ కుటుంబానికి సంబంధంలేని అంశాలలో దుష్ప్రచారం చేస్తూ, పెట్టిన వీడియోలను వెంటనే తొలగించాలని ఆ లీగల్ నోటీసుల్లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇలాంటి అసత్యాలను వెంటనే తొలగించుకుంటే మరిన్ని చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. కేవలం కొందరు వ్యక్తులు నడిపే యూట్యూబ్ ఛానల్ తో పాటు కొన్ని మీడియా సంస్థలు సైతం ప్లాన్ ప్రకారం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు.

### తప్ప దిద్దుకునేందుకు ఛాన్స్

ఇదివరకే కొన్ని మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానల్స్ తమ తప్పును సరిదిద్దుకొని ఇలాంటి వీడియోలను, కంటెంట్ ను తీసివేశామని చెప్పాయని కేటీఆర్ తెలిపారు. వారం రోజుల్లోగా మిగతా మీడియా ఛానళ్లు, యూట్యూబ్ ఛానల్స్ ఇలాంటి కంటెంట్ ని తొలగించకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపైన తమకు, బీఆర్ఎస్ పార్టీకి సంబంధం లేని అంశాలపైన అసత్య ప్రచారం చేసే ప్రతి ఒక్క మీడియా సంస్థ, యూట్యూబ్ ఛానల్స్ పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అన్నారు. కేవలం ఆయా సంస్థలకే కాకుండా నేరుగా యూట్యూబ్ కి సైతం లీగల్ నోటీసులు పంపించామని కేటీఆర్ పేర్కొన్నారు. తమ పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తూ అడ్డగోలుగా ప్రచారం చేస్తున్న సంస్థలు భవిష్యత్తులోనూ మరిన్ని లీగల్ నోటీసులకు, కేసులకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ హెచ్చరించారు.

# భవిష్యత్ మనదే..

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కష్టకాలంలో పార్టీని విడిచిపెట్టిన వాళ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ తిరిగి తీసుకోమని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇది పార్టీ తీసుకున్న నిర్ణయమని.. మనకు నష్టం చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని తెలిపారు. లెక్కలు రాస్తున్నామని.. వడ్డీతో సహా తీర్చుకుంటామని అన్నారు. భవిష్యత్తు మనదేనని.. మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. అప్పటిదాకా ఓపిక పట్టాలని సూచించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశం శామీర్‌పేటలోని అరణ్య అతిథి గృహంలో జరిగింది. ఈ సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కే కేశవరావుకు ఏం తక్కువ చేశాం.. రాజ్యసభ పదవి ఇచ్చాం.. ఆయన కుమార్తెకు జీహెచ్ఎంసీ మేయర్ పదవి.. కుమారుడికి చైర్మన్ పదవి ఇచ్చామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. అన్ని ఉద్దెర పథకాలు మొదలుపెట్టి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల పలు సంస్థలు దివాళా తీస్తున్నాయని చెప్పారు. ఎన్నికల ముందు అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎలా ఉండే.. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలా ఉందో ఒక్కసారి ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. వచ్చిపోయే కరెంటుతో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని అన్నారు. వడగండ్ల వాన వచ్చిన నష్టం జరిగితే కనీసం ఓదార్చడానికి సైతం ముఖ్యమంత్రి, మంత్రులకు తీరిక లేదని విమర్శించారు. దీన్నిబట్టే రైతులు అంటే ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలని సూచించారు. కొత్త పనులు మంజూరు చేయరు గానీ.. గతంలో మంజూరు చేసి జరుగుతున్న పనులను రద్దు చేయడం ఈ సీఎంకే చెల్లిందని హరీశ్‌రావు విమర్శించారు.

# బీజేపీ మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు

- రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షుడు
- పలువురు మంత్రులకు చోటు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా విడుదలలో ముందున్న భారతీయ జనతా పార్టీ కీలకమైన ఎన్నికల మేనిఫెస్టో కమిటీ ని శనివారంనాడు ఏర్పాటు చేసింది. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన 27 మందితో కమిటీని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు. మేనిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కోకన్వీనర్‌గా పీయూష్ గోయెల్‌ను నియమించారు. కమిటీ ఇతర సభ్యులుగా ఇటీవలే ఎన్నికైన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజీవ్ చంద్రశేఖర్, కిరణ్ రిజిజు, రాజీవ్ చంద్రశేఖర్, స్మృతి ఇరానీ ఉన్నారు.




# కనిపించని శృంగారం

- లైంగిక ఆరోగ్యం కీలకమైన అంశం
- పార్ట్ నర్‌తో రిలేషన్‌షిప్ దెబ్బతినే అవకాశం
- శృంగారం తగ్గడానికి ఇవి కూడా కారణాలు

**విశాలభారతి:**

మనిషి ఉదయం లేచినప్పటి నుండి, మళ్లీ పడుకునే వరకు బిజీ, బిజీ జీవితం గడుపుతున్నాడు. ఈ ఉరుకుల పరుగుల ప్రపంచంలో చాలా మంది జీవన శైలి గాడి తప్పింది. చాలా మందిలో లైంగిక వాంఛ, సామర్థ్యం తగ్గిపోతోంది. దీనివల్ల శృంగార జీవితాన్ని ఎంజాయ్ చేయలేకపోతున్నారు. ఆరోగ్యం బాగుంటేనే సెక్సువల్ లైఫ్‌ను ఆస్వాదించగలం. నిజానికి మానవులకు లైంగిక ఆరోగ్యం అనేది చాలా కీలకమైన అంశం. ఈ ఆరోగ్యం సరిగా లేకపోతే, పార్ట్‌నర్‌తో రిలేషన్‌షిప్ దెబ్బతింటుంది. పార్ట్‌నర్‌తో గొడవలు కూడా మొదలవుతాయి. ఆత్మగౌరవం తగ్గుతుంది. లైంగిక సంతృప్తిని పొందలేని లేదా శృంగారంలో మెరుగ్గా పాల్గొనలేని వారు తీవ్ర మానసిక క్షోభకు కూడా గురవుతారు. సెక్సువల్ లైఫ్ మెరుగ్గా ఉంటేనే జీవితంలో హ్యాపీగా ఉండగలం. సెక్సువల్ లైఫ్‌ను రిప్రొడక్టివ్ ప్రాబ్లమ్స్ ఒక్కటే కాకుండా కొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ప్రభావితం చేస్తాయి.

### కీళ్ల వాతం

అమెరికన్ కాలేజ్ ఆఫ్ రుమటాలజీ ఆర్థరైటిస్ ప్రకారం, కీళ్ళ వాతం లేదా ఆర్థరైటిస్ కారణంగా కలిగే నొప్పి, స్టిఫ్‌నెస్, అలసట వంటివి లైంగిక ఆనందాన్ని తగ్గించవచ్చు. ఆర్థరైటిస్ రోగుల్లో ఆత్మవిశ్వాసం తక్కువగా ఉంటుంది. ఈ మానసిక సమస్యలతో కూడా రోగులు శృంగార జీవితాన్ని పూర్తిగా స్థాయిలో ఆస్వాదించలేరు. అలానే యాంటీ డిప్రెసెంట్స్ వంటి కొన్ని మందులు లైంగిక కోరిక లేదా సెక్స్ డ్రైవ్‌ను తగ్గించి, భావప్రాప్తిని పొందడం కష్టతరం చేయవచ్చు.

### డిప్రెషన్

డిప్రెషన్ అనేది ఒక సాధారణ మానసిక ఆరోగ్య సమస్య, ఇది చాలా మందిని బాధిస్తుంది. డిప్రెషన్‌కు గురైనవారు చాలా విచారంగా, నిరాశగా ఉంటారు. అలానే వీరికి శృంగారంపై ఏమాత్రం ఆసక్తి లేకుండా పోతుంది. ఈ మెంటల్ హెల్త్ ప్రాబ్లమ్ సెక్సువల్ స్టామినా, కోరికలపై నేరుగా ప్రతికూల ప్రభావం చూపుతుంది. డిప్రెషన్ శృంగార ఆలోచనలు, భావాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అలానే ఇది మహిళలో యోని పొడిబారడానికి, పురుషులలో అంగస్తంభన లోపానికి దారితీస్తుంది. భావప్రాప్తిని త్వరగా పొందడం కూడా కష్టమైపోతుంది.

### క్యాన్సర్

ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఈ వ్యాధి లైంగిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. క్యాన్సర్ రోగులలో తలెత్తే అలసట, ఒత్తిడి లైంగిక కోరికను తగ్గిస్తాయి. అయితే కొంతమంది వ్యక్తుల్లో లైంగిక కోరిక పెరిగే అవకాశం కూడా ఉంది.

### మధుమేహం

అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ చెప్పినట్లుగా, మధుమేహం ఉన్నవాళ్లలో లైంగిక శక్తి తగ్గిపోవడం సహజం. ముఖ్యంగా డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచుకోలేకపోతే, రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి సెక్సువల్ డ్రైవ్ లేదా లైంగిక కోరిక మరింత తగ్గిపోతుంది. రక్తంలో అధిక చక్కెర స్థాయిలు నరాలు, రక్త నాళాలను దెబ్బతీస్తాయి, దీనివల్ల జననేంద్రియాలకు రక్త ప్రసరణ తగ్గుతుంది. మధుమేహం అలసట, మానసిక కల్లోలం, హార్మోన్ల అసమతుల్యతలకు కారణమవుతుంది, ఇవన్నీ లైంగిక కోరికను ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు ఫేస్ చేసేవారు మధుమేహాన్ని ఎలా అదుపులో ఉంచుకోవాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

### పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్

పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ అనే మానసిక ఆరోగ్య సమస్య బాధాకరమైన లేదా ప్రాణాంతక సంఘటనలను అనుభవించిన వ్యక్తులలో అభివృద్ధి చెందుతుంది. ఈ సంఘటనలు ప్రమాదాలు, హింస లేదా లైంగిక వేధింపులు కావచ్చు. PTSD ఉన్న వ్యక్తులు ఈ సంఘటన గురించి తరచుగా భయపడతారు, ఆందోళన చెందుతారు, ఆలోచిస్తారు. సరిగా నిద్రకూడా పోలేరు. చిరాకుగా ఫీల్ అవుతూ ఇతరుల నుంచి దూరంగా ఉంటారు. PTSD లైంగిక జీవితాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా లైంగిక కోరికలు కలగకుండా అడ్డుకుంటుంది. నొప్పితో కూడిన సెక్స్, ఆర్గాజం చేరుకోవడంలో ఇబ్బంది, భాగస్వామితో ఎమోషనల్ కనెక్షన్ లేకపోవడం వంటి సమస్యలూ ఎదురవుతాయి.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ఆర్మూర్, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో ప్రతిరోజు కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నవి. అందులో భాగంగానే శనివారం తొండకూర్ మాజీ సర్పంచ్ దశ గౌడ్, నూత్ పల్లి ఎంపిటిసి సంజీవ్, వినయ్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోదొం కేశ్వర్ మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి ,నూతపల్లి డిసిసి ఉపాధ్యక్షుడు దేగం గంగారెడ్డి, పెర్కిట్ సాయి రెడ్డి, వెల్మల్ గోపి, మోర్తాడ్ బోజ రెడ్డి,తుక్కన్న,తదితరులు పాల్గొన్నారు.



## 8 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు

■ **ఉన్నపలంగా కాంగ్రెస్ లోకి జంప్ ..**

**వనపర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత మున్సిపాలిటీలోనూ, కొత్త మున్సిపాలిటీ లోను అవిశ్వాస రగడ మొదలైంది. గతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్ లతో సయతం కుదరక చాలా మటుకు వారు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే బాగుంటుందని, లేకపోతే అవిశ్వాసానికి బాటలు పడతాయని గతంలో చేసిన 24 మంది సంతకాలతో కూడిన నివేదికనే సాక్ష్యం అని, ఎలాంటి అవిశ్వాసానికి ఆస్కారం లేకుండా చైర్మన్, వైస్ చైర్మన్ వారి పదవులకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు రాజీనామా చేయడం జరిగింది. క్షేత్రస్థాయిలో చర్చలు సఫలం కావడంతో వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు వచ్చే నెల 6 న జరిగే బలపరీక్షలో నిరూపణ జరగనుంది. ఇప్పటికే 14 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి టచ్ లో ఉన్నట్లు వినికిడి. అయితే శనివారం 8 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి, క్రియాశీలక సభ్యత్వానికి శాశ్వతంగా రాజీనామా చేస్తున్నట్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ కు అందజేస్తామని తెలియజేశారు. ఏదేమైనప్పటికీ వనపర్తి మున్సిపల్ చరిత్రలో చైర్మన్ ,వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల ప్రక్రియ ద్వారా ఎన్నుకోవడం మొదటిసారి.



## భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు

**మందమర్రి టౌన్, విశాల భారతి:** మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీ శిర్కేలో పోచమ్మ ఎదురు కొలుపు కార్యక్రమాన్ని శనివారం కన్నుల పండుగలా అట్టహాసంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఎదురు కొలుపు ఉత్సవాల్లో భాగంగా శనివారం శిర్కే కాలనీలో నివసించే ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా, అందంగా అలంకరించిన బోనాలు అమ్మవారికి సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయాన్నే పాల పొరక తీసుకువచ్చి అమ్మవారి ఆలయం ముందర గల పందిరిపై పరిచారు. ఈ సందర్భంగా సాయంత్రం ప్రతీ ఇంటి నుంచి మహిళలు బోనాన్ని నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్లతో, శివసత్తుల పూనకాలతో వీధుల గుండా ఆలయానికి చేరుకుని పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ దేవస్థానం కమిటీ సభ్యులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నంని కలిసిన బండి ప్రభాకర్

**బెల్లంపల్లి, విశాల భారతి:** గతంలో ఎన్టీ రామారావుని ఓడించిన చరిత్ర గల వ్యక్తి మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా టిపిసిసి స్టేట్ ఓ బి సి వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే మాజీ ఎంపీ మల్లు రవిని, చామల కిరణ్ కుమార్ రెడ్డిని కూడా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, బొంతల శ్రీను, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులను పరామర్శించని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

■ **కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి**



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మంత్రిగా ఉన్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నాసిరకంగా, ప్రణాళిక లేకుండా నిర్మించిన చెక్ డ్యామ్ లు తెగిపోయి రైతులకు పంట నష్టం వాటిల్లితే నష్టపరిహారం ఇప్పించని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి రైతుల గురించి మాట్లాడ్డం విడ్డూరంగా ఉందని భీమ్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి అన్నారు. శనివారం భీమ్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొదిరే స్వామి మాట్లాడుతూ ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతుల ఎవరు రాలేదని కేవలం నాయకులతో నిర్వహించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుంటే ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వని విమర్శించడం సరికాదన్నారు. ఐదేళ్లు మంత్రిగా ఉన్న వేముల.. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం పరామర్శించడానికి వెళ్లలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య, డిసిసి డెలిగేట్ కుంట రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, యువజన కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ అధ్యక్షుడు నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ ఏజెన్సీలపై అధికారుల దాడి

**సూర్యాపేట, విశాలభారతి :** గృహ వినియోగం కొరకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ కు వినియోగిస్తే వారిపై కటిన చర్యలు ఉంటాయని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్ బాబు హెచ్చరించారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని మధు గ్యాస్ ఏజెన్సీ, గాయత్రి ఫిల్లింగ్ స్టేషన్, వాసు ఫిల్లింగ్ స్టేషన్ లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్రమంగా నిల్వ ఉంచిన 20 డొమెస్టిక్ సిలిండలను సీజ్ చేశారు. ఏజెన్సీ నిర్వాహకులపై కేసులు నమోదైనట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ కు వినియోగిస్తే, వారిపై చట్ట పరమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని అన్నారు. జిల్లాలోని వ్యాపారస్తులు కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలని సూచించారు. ఈ తనిఖీల్లో సూర్యాపేట డి.టి నాగలక్ష్మి, హుజూర్ నగర్ డి.టి రాజా శేకర్,కోదాడ డి.టి రమి రెడ్డి ,తుంగతుర్తి డి.టి విజయ్ శేకర్, సివిల్ సప్ల్ అర్.ఐ అస్సాన్ మహమ్మద్ లు ఉన్నారు.




## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**చిట్యాల, విశాలభారతి:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది.గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలని పరిష్కరించాలని ఎంపిటిసిలు కోరగా సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి సంబంధిత శాఖ అధికారులు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయలక్ష్మి, పంచాయతీరాజ్ డిఈ మహేష్ కుమార్,డిప్యూటీ ఎమ్మార్వో రాగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామాలయానికి వీల్ చైర్ అందజేత

■ **భద్రాద్రి టెంపుల్ ఈవో రమాదేవి**

**మహబూబాబాద్, విశాల భారతి**: జిల్లా కేంద్రానికి చెందిన హోప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి టెంపుల్ ఈవో రమాదేవి చేతుల మీదుగా శనివారం భద్రాది రామాలయానికి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం వీల్ చైర్ ను ఫౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 120 వీల్ చైర్స్ అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ, వికలాంగుల పట్ల ఫౌండేషన్ వారి సేవలను తెలుసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్ సభ్యులు సిలువేరు హరీష్, కుర్రే శ్రీనివాస్, చెరుకుపల్లి రమేష్, విజ్జగిరి రవితేజ మరియు ఆలయ క్యాంపు అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరయ్య కి పదవి విరమణ సన్మానం

**భద్రాచలం, విశాలభారతి:** బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ కి చెందిన రావులపల్లి ఈశ్వరయ్య కి భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ , టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది పూలదండలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు , బంధువులు పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో కాలేజీ స్టాప్ , ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాలేజీలో టెక్నీషియన్. రికార్డు అసిస్టెంట్ , స్కాలర్షిప్ వర్క్, ఇలా ఎన్నో సేవలు అందిస్తూ కాలేజీ అందరితో కలిసి మెలిసి ఉండేవాడు అని ప్రిన్సిపాల్ టీచింగ్ గాని స్టాప్ ఎవరైనా ఎటువంటి పని చెప్పిన విసుగు చెందకుండా పనిచేసేవాడు ఈశ్వరయ్య అంటూ ప్రిన్సిపాల్ సైతం కొనియాడారు. అంతేకాకుండా bఆయన 31 సం



వత్సరాల కాలేజీ సేవలో ఎంతోమంది విద్యార్థులకు ఎన్నో ఇబ్బందులు (కాలేజీలో సమస్యలు) లేకుండా సహాయం చేసేవాడనీ వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు ప్రజాసంఘాలు నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## సవాళ్లతో కూడుకున్నది పోలీసు ఉద్యోగం

■ **సుదీర్ఘకాలం పోలీసు శాఖలో ప్రజలకు సేవలు అందించడం అభినందనీయం**

■ **రాహుల్ హెగ్డే ఐపిఎస్**

**సూర్యాపేట, విశాలభారతి:** నిత్యం సవాళ్లతో కూడుకున్నది పోలీసు ఉద్యోగం అని ఎస్ పి రాహుల్ హెగ్డే అన్నారు. ఉద్యోగవిరమణ చేసినటువంటి ఎస్ ఐ జగన్ మోహన్ రెడ్డి దంపతులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ పోలీసు డిపార్ట్మెంట్ నందు పోలీస్ కానిస్టేబుల్ గా భర్తీఐ జగన్ మోహన్ రెడ్డి 38 సం,లు పోలీస్ శాఖ లో సేవలు అందించడం గొప్ప విషయం అని, అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నామని తెలిపినారు. పోలీసు ఉద్యోగం నిత్యం సవాళ్లతో కూడినదని , ఎన్నో రోజులు కుటుంబాలకు దూరంగా ఉంటూ సేవలు అందించాల్సి వస్తుందని , అలాగే ఎంతో ఇమేజ్ ఉన్న ఉద్యోగం అని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఎస్ ఐ మాట్లాడుతూ సిబ్బంది, ఉన్నతాధికారుల సహకారంతో ప్రజలు సేవలు అందించాని అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, సభ్యులు అంజన్ రెడ్డి, వెంకయ్య, డిపివో సిబ్బంది, ఉద్యోగవిరమణ పొందిన రాంసింగ్ కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.

## ఇడ్లీలో కలకలం రేపిన బొద్దింక

■ **స్పష్టంగా కనిపించిన శుభ్రత లోపం**

■ **డబ్బే ధ్యేయంగా హోటల్స్ యజమాన్యం**

■ **ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లోపం**

**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలోని ఓ హోటల్లో టిఫిన్ కోసం వచ్చి ఇడ్లీ ఆర్డర్ ఇచ్చిన మహిళలకు బొద్దింకతో కనిపించిన ఇడ్లీలు ప్రత్యక్షమయ్యాయి. వివరాల్లోకి వెళితే ఓ హోటల్కు టిఫిన్ కోసం వచ్చిన మహిళలు ఇడ్లీ ఆర్డర్ ఇవ్వగా అందులో బొద్దింక ఉందని గమనించడం జరిగింది దానిని సదరు యజమానికి తెలపగా బొద్దింక కాదని బుకాయించిన నేపథ్యంలో ఆ మహిళలు గట్టిగా వాదించడం జరిగింది ప్రత్యక్షంగా బొద్దింక కళ్ళ ముందు కనిపిస్తుంటే కాదని అనటం ఏంటని ఆ యజమాని నిలదీయడం జరిగింది. చుట్టూ ఉన్న కొంతమంది అక్కడికి చేరుకొని ఆ బొద్దింక ను గుర్తించిన మహిళల పక్షాన మాట్లాడటం వలన సమస్య మరింతగా జట్లమైంది. దానిని గమనించిన హోటల్ యజమాని తప్పైందని ఇలా జరగకుండా చూస్తానని చెప్పడం గొడవ సద్దు



మనగటం జరిగింది. ఏదేమైనా ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం సరైనది కాదని ప్రజానీకం తెలపడం జరిగింది ప్రతి హోటల్లో నిఘా పెట్టాలని అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఇలా జరగటం జరుగుతుందని ప్రజానీకం వాపోతున్నారు సంబంధిత శాఖ అధికారుల చేతివాటం వలన హోటల్స్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు.

## వాహనం ఢీకొని మహిళ మృతి

**చిట్యాల, విశాలభారతి:** పట్టణంలో జాతీయ రహదారి 65 ని దాటుతున్న మహిళను తార్ వాహనం ఢీకొనడంతో మరణించడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు హయత్ నగర్ లోని మునగనూరు కి చెందిన కంచనపల్లి రమాదేవి తన కుమారుడు కార్తికేయ, తన అక్క గాయత్రి తో కలిసి KA25P1681 నెంబర్ గల కారులో సూర్యాపేటకు వెళుతుండగా మార్గమధ్యలో చిట్యాల రైల్వే స్టేషన్ క్రాస్ రోడ్డు వద్ద కారు రిపేరు కావడంతో రోడ్డు పక్కన గల రాఖీ కారు రిపేరింగ్ సెంటర్ వద్ద కారు పెట్టి బస్సులో సూర్యాపేటకు వెళ్ళుటకు బస్సు కోసం వెచిచూస్తూ బస్సులు రాకపోవడంతో తిరిగి హైదరాబాద్ వెళ్లడం కోసం రోడ్డు దాటుతుండగా సమయం ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ నుండి నార్కట్ పల్లి వైపు వెళుతున్న TS08HQ3888 నెంబర్ గల తార్ కారు డ్రైవర్ తన కారును అతివేగంగా అజాగ్రత్తగా డ్రైవ్ చేస్తూ కంచనపల్లి రమాదేవిని ఢీ




కొట్టడంతో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో నార్కెట్ పల్లి కామినేని ఆస్పత్రికి తరలించగా మరణించడం జరిగిందని మృతరాలి కుమారుడు కార్తికేయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదా బాబు తెలిపారు.



## కొనుగోలు కేంద్రం ప్రారంభం

■ **రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**చిట్యాల, విశాలభారతి:** పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిసిఓ కిరణ్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డి సి ఎస్ ఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యం బస్తాల పైన తార్పాల్ తో కప్పు జాగ్రత్త తీసుకోవాలని పిఎసిఎస్ నిర్వహకులు, అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్.ఐ లింగస్వామి, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాయి అఖిల జ్యుయలర్స్ ప్రారంభం

**సూర్యాపేట, విశాలభారతి:** వ్యాపార కేంద్రంగా విస్తరిస్తున్న సూర్యాపేట పట్టణంలో ప్రధాన వ్యాపార కేంద్రం ఎంజి రోడ్ నందు శనివారం బంగారు నగల ప్రత్యేక షోరూం సాయి అఖిల జ్యుయలర్స్ ను ప్రముఖ వ్యాపారవేత్త యామా ప్రభాకర్ ప్రారంభించారు. సూర్యాపేట పట్టణంలో బంగారు నగల అమ్మకాలు పెరుగుతున్న సందర్భంగా వివాహాది శుభకార్యాల కోసం నమ్మకమైన నాణ్యత గల అసలు సిసలైన 91.6 హాల్ మార్క్ బంగారు నగలను మార్కెట్ ధరకు అమ్మడానికి ప్రముఖ వ్యాపారి కడివెండి సోమేశ్వర్ యాజమాన్యంలో సాయి అఖిల జ్యుయలర్స్ ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. వారి షో రూం నందు ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి కొనుగోలుపై బంగారు నగలకు సరిపడే వెండి వస్తువులను ఉచితంగా ఏప్రిల్ 10 వరకు అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వెండి వస్తువుల కొనుగోలు పై ఎటువంటి తరుగు, మజూరి లేదని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్, ఎమార్పిస్ నాయకులు చింతలపాటి చిన శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పేదల ప్రభుత్వం

■ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి**: పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో శానిటైజేషన్ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులను హాస్పిటల్ సూపరెండేంట్ ఏడాది క్రితం అక్రమంగా తొలగించడంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని ఆశ్రయించారు. దీనిపై స్పందించిన ఆయన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. శనివారం తిరిగి ఉద్యోగం పొందిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు దామోదర్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ అక్రమాలకు అడ్డాగా మారిందన్నారు. డబ్బులు తీసుకొని నచ్చిన వారికి ఉద్యోగాలుగా నియమించుకున్నారని, డబ్బులు ఇవ్వని వారిని అకారణంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి కారణం లేకుండా విధుల నుండి తొలగించారని దీనిపై ఏడాది నుండి న్యాయ పోరాటం చేస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ హాస్పిటల్ లలో జరుగుతున్న అవినీతిపై ఫిర్యాదు చేయడం జరిగిందని, ఫిర్యాపు పై స్పందించిన ప్రభుత్వం సూపరెండేంట్ పై చర్యలకు ఉపక్రమించిందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో త్రివేణి, దుర్గ, సంధ్య, జనమ్మ, అనిత, ఝాన్సీ, కన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ఎంపీపీగా నాగటి ఉపేందర్



**రామన్నపేట, విశాలభారతి:** మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు(ఎంపీపీ)గా నీర్నేముల సిపిఎం ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీగా బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఎంపీపీగా ఉన్న కన్నెబోయిన జ్యోతి బలరాం అనివార్య కారణాలవల్ల రాజీనామా పెట్టడంతో ఎంపీపీ పదవికి ఖాళీ ఏర్పడింది. దీంతో జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్ ఇంచార్జ్ ఎంపీపీగా నియమిస్తూ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ అధికారుల, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి తోడ్పడతానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# చామల గెలుపు ఖాయం

■ కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్



**శాలిగౌరారం,విశాలభారతి**: భువనగిరి ఎంపీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అని కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్ తెలిపారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు.భువనగిరి పార్లమెంట్ పరిధిలో భువనగిరి, ఆలేరు,మునుగోడు, తుంగతుర్తి , నకిరేకల్ , ఇబ్రహీంపట్నం,జనగామం నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త కష్టపడి లక్ష మెజార్టీతో గెలుపు సాధిస్తామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దేశ వ్యాప్తంగా ప్రజలు మార్పు రావాలి కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేలరాలిన ఎర్రమందారం

■ కామ్రేడ్ రామచంద్రయ్య



**గరిడేపల్లి విశాలభారతి:** కీతవారిగూడెంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ చింతకాయల రామచంద్రయ్య మరణం ఈ ప్రాంత ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్ అన్నారు. రామచంద్రయ్య సాయుధ తెలంగాణ పోరాటంలో మేదరమట్ల సీతారామయ్య, ఎర్రబోలు లచ్చిరెడ్డి, దొడ్డ నరసయ్య తో అనేక ఉద్యమాల్లో పాల్గొన్న వ్యక్తి రామచంద్రయ్యఅని అన్నారు. రామచంద్రయ్య దళాలకు భోజనాలు తీసుకుపోతూ అనేకసార్లు పోలీసు ఒత్తిడీలను ఎదుర్కొని ఉద్యమమే జీవితమని జీవించిన వ్యక్తి రామచంద్రయ్య అని యాకోబు అన్నారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, బొల్లెపల్లి శ్రీనివాస్, బొమ్మకంటి వెంకయ్య, బంగారు శీను, రాఘవులు, సుందరి సత్యనారాయణ, ఒలిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# గంగా జమున సంస్కృతి మనది

■ రంజాన్ మతసామరస్యానికి ప్రతీక
■ కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు

**పటాన్ చెరు(సంగారెడ్డి),విశాలభారతి:** మనది గంగా జమున సంస్కృతి అని, రంజాన్ మత సామరాస్యానికి ప్రతికగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి పట్టణం జలీలియా మసీదులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయిజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు టీఎస్ఐఐసీ చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డితో కలిసి ఆయన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని, పార్లమెంట్ ఎన్నికల్లో అదేవిధంగా మద్దతు కొనసాగించి గెలుపుకు కృషి చేయాలని కోరారు. మైనారిటీల సహకారం కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరమని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అన్ని వర్గాల సంపూర్ణ సహకారంతో మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని నీలం మధు ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాబా, భారిభాయి, మోయిన్, మున్ను, ఎండీ. జావిద్, మోతీ, మోయిజ్, బాబ్బు, కిరణ్ గౌడ్, శ్రీ రామ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు, కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల ముసుగులో అక్రమ వసూళ్లు

■ అర్ధరాత్రుల్లు ఇసుక, బెల్లం, సారా వ్యాపారుల దగ్గర అక్రమ వసూళ్లు
■ నెల నెల రేషన్ షాప్ లో వసూళ్లు
■ కాంట్రాక్ట్ పనుల కోసం జర్నలిజం అనే ముసుగు



**బయ్యారం ,విశాలభారతి:** మండల కేంద్రంలో పత్రికా విలేకరి ముసుగులో ఆ ఇద్దరు చేసే అక్రమాలు అన్ని ఇన్ని కావు. వాళ్ళ పాపాల చిట్టా విప్పితే యముడు సైతం విస్తూ పోయేలా ఉంటుంది. వంద రెండు వందల కోసం కూడా ఎంతోమంది అమాయకులను వదలకుండా ఒక్కొక్కరిని పీడించి జనగలా రక్తం తాగడంలో వారు ఇద్దరే దిట్టా. ఒక విలేఖరి అయితే వార్తలు అంటే ఏమిటి? వార్తలు ఎలా రాస్తారు. అనే కనీస అవగాహన లేని విలేకరి కేవలం తన కాంట్రాక్టర్ పనుల నిమిత్తం కోసమే జర్నలిజం ముసుగు తగిలించుకున్నాడు. తన చేసే కాంట్రాక్టర్ల విషయంలో వేరే జర్నలిస్టులు తనపై ఒత్తిడి తేకుండా ఉండేందుకు జర్నలిజం అనే ముసుగు తోడుకొని నాసిరకపు రోడ్లు నిర్మాణం చేస్తూ ధనార్జనే ధ్యేయంగా దర్జాగా బతుకుతున్నాడు. అతనికి తోడుగా మరొక జర్నలిస్టు నీ వెంట నేనున్నా మిత్రమా నీకు ఏదైనా ఆపద వస్తే ఇద్దరం కలిసి అక్రమ దందాలకు పాల్పడుదాం వచ్చిన దాంట్లో చెరో సగం తీసుకుందాం అని ఒప్పందం కుదురుచుకొని, అర్ధరాత్రి వేళలో ఇసుక ట్రాక్టర్లు, బెల్లం రవాణా, సారా రవాణా చేసే వారిని పట్టుకొని డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.



# ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

**నేరేడుచర్ల, విశాలభారతి:** గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అన్ని సంఘాల పాస్టర్లు, నాయకుల ఆధ్వర్యంలో శనివారం నేరేడుచర్ల లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మానవాళి రక్షణ కోసం ఈలోకంలో జన్మించారని, అందరిని సమా నంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్ర మాన్ని ఏర్పాటుచేసిన పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, BSP నియోజకవర్గ ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దూళిపాల ధనుంజయ నాయుడు, కర్రీ సతీష్ రెడ్డి, ఎండీ ఖలీమ్, పాస్టర్లు రాపోలు ఫిలిప్, పల్లె శ్యామ్, ఘనంగా రన్ ఫర్ జీసస్

**నేరేడుచర్ల, విశాల భారతి**

గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అన్ని సంఘాల పాస్టర్లు, నాయకుల ఆధ్వర్యంలో శనివారం నేరేడుచర్ల లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మానవాళి రక్షణ కోసం ఈలోకంలో జన్మించారని, అందరిని సమా నంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్ర మాన్ని ఏర్పాటుచేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలి పారు. కాగా నేరేడుచర్ల ఎంపీడీఓ కార్యాలయం నుం చి ప్రారంభమైన ఈ రన్‌ఫర్ జీపస్ సెంటర్ మీదుగా జానపహాడ్ రోడ్, హుజుర్నగర్ రోడ్, రామాపురం రోడ్ మీదుగా సెంటర్ వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, BSP నియోజకవర్గ ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దూళిపాల ధనుంజయ నాయుడు, కర్రీ సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేటను పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేస్తాం

■ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** ఫ్యాషన్ రంగంలో నగరాలకు దీటుగా సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందుతుందని, సూర్యాపేట జిల్లాను పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేస్తామని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విజయవాడ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన వాస ది ఫ్యాషన్ హబ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగుల కొరకు ఎదురు చూడకుండా స్వయం ప్రతిపత్తి పై రాణించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువ పారిశ్రామిక వ్యక్తులకు రెడ్ కార్పోరేట్ పరుస్తుంది అన్నారు. సూర్యాపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. హైదరాబాద్ తదితర నగరాలకు వెళ్లకుండా సూర్యాపేటలోనే వినియోగదారులకు అన్ని రకాల వస్తువులు లభిస్తున్నాయని తెలిపారు. యువ వ్యాపారులు పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, జహీర్, రాపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నల్లగొండ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకుంటాం

■ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు స్థానాలతో పాటు నల్గొండ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకుంటామని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం నుండి హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామాలు జరుగుతున్న నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం సమావేశానికి సుమారు వంద కారులతో భారీగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకుల ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని అదే తరహాలోని ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గ నుంచి 50 వేల మెజార్టీతో గెలుపొందుతామని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కొరకు కష్టపడి పనిచేసి నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధికంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, కౌన్సిలర్లు షఫీ ఉల్లా,గట్టు శ్రీను,వెలుగు వెంకన్న నాయకులు జ్యోతి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# తాళ్ల మల్కాపురం టిఆర్ఎస్ కు బిగ్ షాక్

■ సొంతగూటికి చేరిన నాయకులు

**గరిడేపల్లి, విశాలభారతి:** తాళ్ల మల్కాపురంలో టిఆర్ఎస్ పార్టీనీ వీడినటువంటి రాతికింది పళ్ళ అంజయ్య వార్డు నెంబర్లు తో సైతం శనివారం రోజు మండల పార్టీ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి పెండెం శ్రీనివాస్ గౌడ్, బండ నర్సిరెడ్డి మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికుటి వెంకట నరసయ్య ఆధ్వర్యంలో ఈరోజు పార్టీలో జాయిన్ అయినటువంటి నాయకులు రాతికింది అంజయ్య, అనంతు రాములు, పెండం శీను, అనంత శేఖరు, యారగని వెంకటేశ్వర్లు, వట్టికుటి వెంకటేశ్వర్లు, చెరుకు అంజయ్య, వట్టికుటి వెంకటేశ్వర్లు, దాసరి నాగరాజు, చెరుకు శివకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికుటి వెంకట నరసయ్య, రాతికింది అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేడే ఆస్తి పన్ను చెల్లింపులకు చివరి అవకాశం

■ కమిషనర్ శ్రీనివాస్

**శంకర్‌పల్లి,విశాలభారతి:** ఆస్తి పన్ను చెల్లింపులకు నేడే చివరి అవకాశమని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 90 శాతం అపరాధ రుసుము నీటితో ముగియనున్నదని, అందువల్ల పట్టణ ప్రజలు తమ యొక్క ఆస్తి పన్నును తక్షణమే చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లేనియెడల 90% అపరాధ రుసుముతో పాటు మరలా అదనంగా 2024 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను కూడా ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అమలులోకి వస్తుందన్నారు. కాబట్టి పన్ను భారం పెరుగును కావున ఈ సంవత్సరానికి సంబంధించి ఎటువంటి బకాయిలు ఉన్న ఆన్ లైన్ ద్వారా కానీ, ఆఫీసు నందుగాని పన్నులను చెల్లించాలన్నారు. నేడు ఆదివారం కార్యాలయం తెరిచే ఉంటుందని పేర్కొన్నారు.



## ఒకవైపు ఇఫ్తార్ విందు.మరోవైపు ఎన్నికల ప్రచారం

- **జోరుపెంచిన కాంగ్రెస్ అభ్యర్థి సునీతమహేందర్ రెడ్డి**

**విశాల భారతి,కూకట్ పల్లి**:మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే న్యాయం జరిగిందని కూకట్ పల్లి కాంగ్రెస్ ఇన్చార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. రంజాన్ మాసం సందర్భంగా కూకట్ పల్లి లో ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో ఎంపీ అభ్యర్థి సునితమహేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. మైనార్టీ వర్గాలకు అధికప్రాధాన్యతనిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి వివరించారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ నగర్ లో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందూ పాల్గొన్నారు. కఠినంగా ఉపవాసం ఉంటు దేవుని పై వారికున్న ప్రేమ, భయంకు రంజాన్ మాసం లో ఉపవాసమే నిదర్శమని స్పష్టం చేశారు. సాయం చేయడమే తప్పా అన్యాయం అనే మాట వారి నోట రాదన్నారు. ఏడాది కాలం కష్టపడి సంపాదించినదానిలో కొంతపేదలకు పంచడం ఒకవైపు, వారి ఆకలి తీర్చడం మరోవైపు ఇలా తమ సేవాతత్వాన్ని పంచుతున్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, రేష్మ, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిల్డింగ్ పై నుండి కిందపడి చిన్నారి మృతి

**విశాలభారతి,నాగారం**: నాగారం ఈస్ట్ గాంధీ నగర్ కాలనీలో శుక్రవారం బిల్డింగ్ పై నుంచి మూడేళ్ల పాప తోషిక భవ్య కింద పడింది. తలకు బలమైన గాయం కావడంతో నాగారంలోని జననీ హాస్పటల్ కి తరలించారు. పరిస్థితి విషమించడంతో గాంధీ హాస్పటల్ కి తరలించారు.శనివారం చిన్నారి తోషిక భవ్య చికిత్సా పొందుతూ మృతి చెందింది.





## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం రోజు 12వ వార్డు కౌన్సిలర్ పుల్లగుర్రం కీర్తనావిజయానంద్ రెడ్డితో కలిసి ఉదయం 6 గంటల నుండి 1 గంటల వరకు 30 మందితో ఏవీనగర్ కాలనీ, వింటేజ్ హోమ్స్, ఆదిత్య నగర్ కాలనీ, టీచర్ గిల్డ్ కాలనీ, కుర్మగూడ సహా పలు కాలనీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించవద్దని తెలిపారు. జూట్ బ్యాగ్ లను ఉపయోగించాలని, ఇంటింటికి వచ్చే స్వచ్ఛ ఆటోల్లో మాత్రమే చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. ఎవరు కూడా చెత్తను బయట వేయొద్దని సూచించారు. అలాగే రోడ్డుకి ఇరువైపుల పొదలను తొలగించడం, గుంతలను పూడ్చుట, రోడ్లను చదును చేయుట, ప్లాస్టిక్ సేకరణ, రోడ్లను శుభ్రపర్చడం, ఫాగింగ్ చేయుట, దోమ లార్వాను నివారించే రసాయనాల పిచికారి వంటి కార్యక్రమాలు చేస్తున్నామని కమిషనర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నగేష్, ఈఈ హరీష్, జవాన్ శివ, పుర సిబ్బంది పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- **డిపిఓ సురేష్ మోహన్**

**శంకర్‌పల్లి, విశాలభారతి**: వేసవిలో తాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డిపిఓ సురేష్ మోహన్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో డిపిఓ తాగునీరు, ఆస్తి పన్ను, నర్సరీ, గ్రీనరీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ నెలలో మూడుసార్లు ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రం చేయించాలన్నారు. నీళ్లు నింపిన ప్రతీ సారి క్లోరినేషన్ విధిగా చేసుకోవాల్సిందిగా సూచించారు. పైపైన్ లీకేజీలు లేకుండా మరమ్మతులు చేయించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్,
డిఎల్ పిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## తెలంగాణల కరువుకు ఏ పార్టీ కారణం కాదు

- **సిపిఐ నాయుడు**

**నేరేడుచర్ల, విశాలభారతి:** ప్రస్తుతం తెలంగాణలోనూ మరియు దేశవ్యాప్తంగా నెలకొని ఉన్న కరువుకు తీవ్ర నీటి ఎద్దడికి కాంగ్రెసు కమ్యూనిస్టులు బిజెపి బిఆర్ఎస్ కారణం కాదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అభిప్రాయపడ్డారు. నేరేడుచర్లలో పత్రికా ప్రకటనలో ఇటీవల కాలంలో ఒక రాజకీయ పార్టీకి చెందిన నేతలు పొలాలు ఎండిపోతున్నాయని తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్నదని ప్రజలకు సానుభూతి తెలియజేస్తూనే మరోపక్క ప్రస్తుతం నెలకొని ఉన్న నీటి ఎద్దడికి కరువుకు పంటలు ఎండిపోతానికి మరొక రాజకీయ పార్టీ అని పత్రికా ప్రకటనలు ఇస్తున్నారని రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని అత్యంత అభ్యంతర అంశమని నిజానికి అన్ని రాజకీయ పార్టీల వారికి గత సంవత్సర కారణంగా వాతావరణంలో ఎల్ నినో ఏర్పడడం వల్లనే తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి భూగర్భ జలాలు అడుగంటి పోయాయని తెలిసి కూడా కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం మాత్రమే చౌకబారు ప్రకటనలు చేస్తున్నారని ప్రజలు చాలా విజ్ఞులని వారిని మోసం చేయడం ఎవరి తరపు కాదని అన్నారు. నిజంగా ప్రజలపై రైతులపై ప్రేమ ఉంటే అధికారంలోఉండి దశాబ్దాల కాలంగా సంపాదించిన వందల వేల కోట్ల రూపాయలను రైతులకు ప్రజలకు విరాళంగా ఇవ్వాలని అంతేకానీ క్షేత్రస్థాయిలో పొలాల పరిశీలన పేరుతో గ్రామాల్లో కొచ్చి ఎండిపోయిన పొలాల వద్ద ఫోటోలు దిగి పత్రికలకు ఫోజులు ఇవ్వడం సరి కాదని ఆయన ఉద్బోధ చేశారు. గతంలో కూడా అనేక సందర్భాలలో నీటి ఎద్దడి నెలకొన్న విషయాన్ని అన్ని పార్టీల నాయకులు గుర్తుకు తెచ్చుకోవాలని ప్రస్తుతం ఉన్న నీటి ఎద్దడిని ఎదుర్కోవాలంటే తీసుకోవాల్సిన చర్యలు పట్ల తమ పార్టీల పట్ల ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేయాలి. తప్ప చౌక బారు విమర్శలు మానుకోవాలని తమ పార్టీల ఫండు ద్వారా నీరు దొరికే ప్రదేశాలలో లోతైన బోరు బావులు నిర్మించి ట్యాంకర్ల ద్వారా నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రదేశాలకు తరలించి ప్రజలకు సేవ చేసి వారి అభిమానాన్ని చూరగొనాలని హితవు పలికారు. ప్రజలకు ఎవరికి ఓటు వేయాలో ఎవరికి ఓటు వేయకూడదు అనే అంశం పట్ల స్పష్టత ఉన్నదని ఒక పార్టీ రాష్ట్ర నిర్వహక అధ్యక్షుడు త్వరలో తెలంగాణ ప్రభుత్వం కూలిపోతుందని జోష్యం చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నదని ముందు వారి పార్టీ ఆరు నెలల తర్వాత ఎలా ఉంటుందో జోష్యం చెప్తే బాగుంటుంది అని ఆయన ఎద్దేవా చేశారు.





## యాదగిరి పల్లీ గ్రామపంచాయితినీ సందర్శించిన ఎంపిఓ.

**విశాలభారతి,కీసర**: యాదగిరి పల్లీ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం ఆకస్మికంగా కీసర ఎంపిఓ నంద కిషోర్ సందర్శించారు. గ్రామ పంచాయితీకి సంబంధించిన రికార్డులు అలాగే ఇంటి పన్ను వసూళ్లకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని టాక్స్ వసూళ్లు హరితహరంపై బిల్ కలెక్టర్ రాజుకు పలు సూచనలు చేయడం జరిగింది.





## నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో.. మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

- **కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు(నర్సాపూర్),విశాలభారతి:**
నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ధీమా వ్యక్తం చేసారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని నర్సాపూర్ నియోజిక వర్గం తునికి గ్రామంలో నల్ల పోచమ్మ బండ్ల బోనాలు మహోత్సవానికి నీలం మధు ముదిరాజ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం నీలం మధు ముదిరాజ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎల్లవేళలా ఆదరిస్తారని తెలిపారు. భారాసా హయాంలో కొన్ని వర్గాలకే సంక్షేమ పథకాలు అందాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ పథకాలు అందుతున్నాయని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీపిసీసీ రాష్ట్ర నాయకులు సోమన్నగారి లక్ష్మీ రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రావు, కృష్ణ, ఎంపీపీ ధోతి సురేష్‌నాయక్, ఎంపిటిసి పాషా, మాజీ జెడ్పీటీసి శ్రీనివాస్ గుప్తా, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



## కాన్ఫిడెన్షియల్ సెక్షన్ ఆడిషినల్ కంట్రోలర్ గా ప్రో. అచ్చ కృష్ణంరాజు

**సికింద్రాబాద్,విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం టెక్నాలజీ కళశాల కెమిస్ట్రీ విభాగం ప్రో.కృష్ణంరాజు కీలకమైన బాధ్యతలు స్వీకరించారు. ప్రో.కృష్ణంరాజు గతంలో
నిజాం కళాశాల ఐక్యూఎసి కో ఆర్డినేటర్, ఓయూ పరీక్షల విభాగం బీఏ, బి.ఎస్సి ఆడిషినల్ కంట్రోలర్ గా పని చేశారు. ఓయూ పరీక్షల విభాగం కాన్ఫిడెన్షియల్ విభాగం ఆడిషినల్ కంట్రోలర్ గా నియమితులయ్యారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తు, అభినందించారు.

## జెఎన్ టియుహెచ్ ఉద్యమకారుడు రాజేష్ ఖన్నా కు డాక్టరేట్ ప్రదానం

**కూకట్ పల్లి,విశాలభారతి:**
కూకట్ పల్లి హైదరాబాద్ జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఫ్యాకల్టీగా పనిచేస్తున్న భూక్యా రాజేష్ ఖన్నా కు పవర్ ఎలక్ట్రానిక్స్ మరియు ఇండస్ట్రియల్ డ్రైవ్స్ స్పెషలైజేషన్ లో చేసిన పరిశోధనలకు గాను జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ ని ప్రధానం చేసింది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల పునరుత్పాదక ఇంధనాలపైన ఆధారపడుతున్న ఈ రోజుల్లో డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ సిస్టమ్స్ సోలార్, విండ్ మరియు హైబ్రిడ్ ఎనర్జీ సిస్టమ్స్ ద్వారా పవర్ ను జెనరేట్ చేయడం వాటన్నింటినీ సమర్థవంతమైన పవర్ ఎలక్ట్రానిక్స్ కన్వర్టర్లు, ఇన్వెర్టర్ల ద్వారా ఎలక్ట్రిక్ గ్రిడ్ కు అనుసంధానించడము. ఎలక్ట్రిక్ గ్రిడ్ ను వర్చువల్ ఎలక్ట్రిక్ మెషీన్ గా పరిగణించి , తద్వారా పవర్ అనేది గ్రిడ్ నుండి డీసీ లోడ్స్ కు ఎలా ప్రవహిస్తుందని తెలిపారు. డీసీ జనరేషన్ నుండి గ్రిడ్ కి ఎలా ప్రవహిస్తుందని ఆ పవర్ని వివిధ రకాల పద్ధతులు, టెక్నిక్స్ ద్వారా ఎలా సమర్థవంతంగా కంట్రోల్ చేయవచ్చో ఆధునిక పద్దుతులను సిమ్యులేషన్ మరియు ఎక్సపెరిమెంటేషన్ ద్వారా నిరూపించినేదుకుగాను ఈ



డాక్టరేట్ డిగ్రిని ప్రధానం చేసినట్లు జెఎన్ టియు హెచ్ యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి.
తెలంగాణ స్వరాష్ట్ర సాధన సమయంలో తెలంగాణ అన్న పదమే నిషేదించబడిన రోజుల్లో ఒక ఉద్యమ నాయకుడిగా జెఎన్ టియు లో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసి, అందరిని కలుపుకుని తెలంగాణ రాష్ట్రం రాకముందు వచ్చాక కూడా తెలంగాణ విద్యార్థుల, ఆచార్యుల, మిగితా సిబ్బంది యొక్క ప్రయోజనాలే పరమావధిగా రాజీ లేని పోరాటం చేసిన రాజేష్ ఖన్నా, పక్క ఫ్యాకల్టీగా తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మరో పక్క గేయ రచయితగా తెలంగాణ ఉద్యమానికి పాటలు రాస్తూ, ఎన్నో సామాజిక అంశాల మీద తనదైన శైలిలో తన పదునైన కలాన్ని ఎక్కుపెడుతూనే ఎప్పటికప్పుడు యూనివర్సిటీ లోనూ, ఇటు బయట ఎవ్వరికీ ఎటువంటి సహకారం కావాల్సి వచ్చినా, ఆ క్రమంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, ఎంతో మంది ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టినా, నేనున్నాటూ సమస్యల పరిష్కారానికై ముందుండి పోరాటం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందిన రాజేష్ ఖన్నా కు తన పరిశోధనలకు గాను జెఎన్ టియుహెచ్ ద్వారా డాక్టరేట్ లభించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ధన్యవాదాలు తెలిపిన రాజేష్ ఖన్నా తెలిపారు. తన పరిశోధనలకు ఆతనికి ద్వారా డాక్టరేట్ తీసుకోవడం సంతోషంగా ఉందని, ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా తన సూపర్ వైజర్ డా. పూనమ్ ఉపాధ్యాయకి, కీ.శే.డా.జె.అమర్ నాథ్ కు, కుటుంబ సభ్యులకు, ఈఈఈ విభాగం టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి, విద్యార్థులకు, యూనివర్సిటీ అడ్మిన్స్ట్రేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ డాక్టరేట్ ద్వారా లభించిన జ్ఞానాన్ని విద్యార్థులకు మరింతగా గైడ్ చేయడానికి ఉపయోగిస్తానని, ఈఈఈ విభాగం బలోపేతానికి, కాలేజీ మరియు, యూనివర్సిటీ అభివృద్ధికి మరింత కష్టపడి పనిచేయడానికి వెచ్చిస్తానని తనని కలిసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పేరుకి ముందు డాక్టరేట్ వల్ల వచ్చే ప్రత్యేకమైన గుర్తింపును బయట సమాజంలో ఉన్న అనేకానేక సమస్యలకు టెక్నాలజీ ద్వారా పరిష్కారం చూపించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఇంతకు ముందు ఎలాగైతే మీడియా మిత్రుల వల్ల తనకు ఒక గొప్ప గుర్తింపు వచ్చిందో ఇక ముందు కూడా అలాంటి సహకారాన్ని ఇక ముందు కూడా ఆశిస్తున్నానని అందుకు వాళ్లందరికీ రుణపడి ఉంటానని చెప్పారు. ఫ్యాకల్టీగా, రచయితగా, విశ్లేషకుడిగా, వక్తగా, సాంకేతిక అంశాల్లో మంచి పట్టున్న, పలు రంగాల్లో ప్రతిభాశీలైన
డా. రాజేష్ ఖన్నా కు ప్రస్తుత ప్రభుత్వం కూడా తగినంత గుర్తింపుని ఇస్తుందని భావిస్తున్నామని, జెఎన్టీయు నుండి ఉద్యమకారులకు తగినంత గుర్తింపు రాలేదని, ఆ లోటుని డా. రాజేష్ ఖన్నాకు మంచి అవకాశం ఇవ్వడం ద్వారా భర్తీ చేయవచ్చని, తద్వారా అయన సేవలను మరింతగా తెలంగాణ సమాజానికి ఉపయోగించుకునే అవకాశం కలుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఫేక్ డాక్యుమెంట్లతో లోను. తిప్పలు పడుతున్న అసలు యజమానులు

- **వేదిస్తున్న బ్యాంకు సిబ్బంది**

**విశాలభారతి,కూకట్ పల్లి**: కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని హస్మత్ పేటలో ఓ ఇంటి యజమానికి తెలియకుండా ఇతరులు లోను తీసుకోవడంతో బ్యాంకు సిబ్బంది ఆ ఇంటి యజమాలను వేధిస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుల వివరాల ప్రకారం హస్మత్ పేట ముస్లిం బస్తి ప్రాంతంలో మీరాంబీ ఆమె 400 గజాలు కలిగిన ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసి 2004లో ఇంటి నిర్మాణం చేసుకున్నారు. ఆమె తన తనయులు మహమ్మద్ మహబూబ్,మహమ్మద్ అన్వర్ సాదర్, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ యూసుఫ్ తో కలిసిసభ్యులతో ఉంటున్నారు. అయితే వారి కుటుంబ ఖర్చుల కోసం, ఒక వ్యక్తి వద్ద 20 లక్షలు హ్యాండ్ లోన్ తీసుకున్నారు. లోన్ ఇచ్చిన అమరేందర్ రెడ్డి వేరే వాళ్ళకి రిజిస్ట్రేషన్ చేసి అమ్మేశారని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే లోను 20 లక్షలకు హ్యాండ్ లోన్ తీసుకోగా మూడు కోట్లు చేసే విలువ ఇల్లును కాళీ చేయాలనే కుట్రతో దేశరాజ్ స్వాతి నే ఆమె కలిసి యాక్సిస్ బ్యాంకులో 50 లక్షల లోను తీసుకొని మాయమయ్యారు. ఈ యాక్సిస్ బ్యాంక్ అధికారులు, ఫేక్ దర్యాప్తు ఫేక్ డాక్యుమెంట్స్ ఐడి ప్రూఫ్ లు బ్యాంకు సిబ్బంది తో కుమ్మక్కై దేశరాజ్ స్వాతి రుణం తీసుకొని పరారయ్యాది. కానీ లోను తిరిగి చెల్లించడం లేదని ఆ డ్రెస్ మీద దేశరాజ్ స్వాతి కు నోటీసులు పంపించగా అసలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంటి యజమానులు అయినా
మహమ్మద్ మహబూబ్, మహమ్మద్ అన్వర్ సాదర్,



మహమ్మద్ ఇబ్రహీం,మహమ్మద్ యూసుఫ్, మీరాంబీ విషయం తెలుసుకుని బ్యాంకు అధికారుల పై స్థానిక అల్వాల్ పోలీస్ స్టేషన్, నగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదులు చేశారు. బ్యాంకుకు వెళ్లి తమకు ఇంటికి నోటీసులు పంపారు అని తమ ఇంటి మీద ఇతరులకు ఎలా లోన్ ఇస్తారని వారు ప్రశ్నించారు. ఈ అయోమయ పరిస్థితిలో వారు విలేకరులకు విషయం వెల్లడించిఅల్వాల్ పోలీసులకు అసలైన నిందితులను తమ ఇంటి మీద చీటింగ్ చేసి రుణం తీసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని బాధితులు మీడియా సమావేశంలో వెల్లడించారు.తాము ఎలాంటి రుణాలు బ్యాంకు నుంచి తీసుకోలేదని బ్యాంకు వారు పైగా ఫస్ట్ ఫ్లోర్ ఉందని ఫిక్, ఐడిక్రియేట్ చేసి డాక్యుమెంట్ తో తీసుకున్నవారు ఆ ఇంట్లోనే నివాసం ఉన్నట్లు ధృవీకరిస్తూ మోసం జరిగిందని అసలైన యజమానులు కు న్యాయం జరిగేలా పోలీసులు కు మహమ్మద్ మహబూబ్, మహమ్మద్ అన్వర్ సాదర్, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ యూసుఫ్, మీరాంబీ విజ్ఞప్తి చేశారు.



## కొత్తపల్లిలో గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరికీ గాయాలు

**శంకర్‌పల్లి,విశాలభారతి:**
గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరికీ గాయాలైన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ హాబీబుల్లాఖాన్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన సత్తిరెడ్డి ఇంట్లో శనివారం మధ్యాహ్నం గ్యాస్ లీకై సిలిండర్ పేలింది. హుటాహుటిన చేవెళ్ల లోని ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్న మంటలను ఆర్పారు. ఇంట్లో ఉన్న మధుసూదన్ రెడ్డి, భారతమ్మలకు గాయాలయ్యాయి. ఎన్కేపల్లి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# జబ్బార్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



**వనపర్తి, విశాల భారతి:** ఊపిరితిత్తుల సమస్యతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జబ్బార్ ను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన జబ్బార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భయపడాల్సిన పనిలేదని తను అండగా ఉంటానని , మెరుగైన వైద్యం అందించడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆయన సూచించారు.

# ఎన్నికల నిబంధన ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు





**వనపర్తి, విశాల భారతి:** రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో(పీపీసీ) ఎన్నికల ప్రవర్తనా నియామావళి కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి రాజకీయ సంబంధిత ఫ్లెక్సీలు, ఫొటోలు కేంద్రాల్లో కనిపించకూడదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల (పీపీసీ) ఇంఛార్జులకు, వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని వారి సొంత ఊర్లోనే సౌకర్యంగా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడమే ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రబీ సీజన్ లో జిల్లావ్యాప్తంగా మొత్తం 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వరి ధాన్యం వస్తుందని అంచానా వేసినట్లు, అందుకు తగ్గట్టుగా కొనుగోలు కోసం 244 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి మౌలిక సదుపాయాలతో ఏప్రిల్ పదో తేదీ లోపు ప్రారంభించాలని ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం ట్యాబ్ ఎంట్రీ సహా ఇతర ప్రక్రియలు వేగంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తప్పనిసరిగా కనీస మద్దతు ధరకు సంబంధించిన వివరాలతో కూడిన ఫ్లెక్సీని అతికించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. నగేష్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

**బెల్లంపల్ల, విశాల భారతి:** బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 2023వ సంవత్సరంలో చేపట్టిన పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వారి వారి ఎగ్జామ్స్ సెంటర్లలో దించుటకు ఉచితంగా ఆటోల ద్వారా ప్రయాణం అందిస్తున్నాం. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ప్రారంభించాం. మార్చి 18 సోమవారం చేపట్టిన, పదవ తరగతి ఎగ్జామ్స్ ప్రారంభం అయిన దగ్గర నుండి 30వ తేదీ శనివారంతో పూర్తి అయినంత వరకు బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉచిత ఆటో ప్రయాణం పూర్తి చేసుకున్నాం. బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ ప్రతి కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా ఆటో డ్రైవర్లను మాత్రం చిన్నచూపు చూస్తున్నాయి. మహాలక్ష్మి పథకం ద్వారా సంవత్సరానికి 12,000 రూపాయలు ఆటో డ్రైవర్లకు అందిస్తానన్న ప్రభుత్వం దాని మాటే ఎత్తడం లేదు. బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అన్ని సరిగ్గా ఉంటేనే లేఅవుట్లు ఆమోదం

**వనపర్తి, విశాల భారతి:** ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 105 అనుసరించి అన్ని నిబంధనలు పాటిస్తేనే లే అవుట్లు ఆమోదం పొందుతాయని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి లేఅవుట్ కమిటీ సమావేశం జరిగింది. TSBPASS ద్వారా మొత్తం 6 దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించటం జరిగింది. అన్ని నిబంధనలకు లోబడి ఉన్న లేఅవుట్లను ఆమోదించి నిబంధనల అనుసారం లేని వాటిని కమిటీ ద్వారా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తిరిగి పంపించారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్తు, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లే అవుట్లో ఉన్నాయో పరిశీలించటం జరిగింది. నిబంధనల ప్రకారం అంతర రోడ్లు, గ్రీనరి, మొక్కలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, డ్రైన్ , సెప్టిక్ ట్యాంక్ , మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయో లేవో పరిశీలించి కమిటీ నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఈ.ఈ పంచాయతీ రాజ్ మల్లయ్య, రోడ్లు భవనాలు శాఖ ఈ ఈ దేశ్యనాయక్, ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్, విద్యుత్ శాఖ నుండి వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి బి. వరప్రసాద్, కొత్తకోట తహశీల్దార్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు.. స్వీప్ యాక్టివిటీపై అవగాహన

**వనపర్తి, విశాల భారతి:** జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ గురుకుల కళాశాల నందు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా యువతులకు స్వీప్ యాక్టివిటీస్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ నగేష్ హాజరై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడం జరిగింది అని అన్నారు. దానితో పాటు ప్రతి కుటుంబము ,ప్రతి గ్రామము ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి తెలుసుకొని సరైన నాయకున్ని ఎంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందన్న విషయాన్ని అందరికి తెలియజేయాలి అని అన్నారు. కొత్తగా ఓటు వేస్తున్న వారు ఈవీఎంలలో జాగ్రత్తగా ఓటు వేయాలని కోరారు. కాబట్టి విద్యావంతులైన వాళ్ళు ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే బిఎల్ఓ ల ద్వారా ఓటు నమోదు చేసుకొని తమ ఓటు హక్కును కూడా చెక్ చేసుకుని దానితోపాటు ఎవరైనా ఓట్లు సందర్భంగా ప్రలోభలకు గురి చేస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి విజిల్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కి గ్రీవెన్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో సీఎం రామ మహేశ్వర్ రెడ్డి, డిసిపిఓ ఎం రాంబాబు, డిహెచ్ డబ్ల్యు కోఆర్డినేటర్ భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ, విద్యార్థులు, సాంస్కృతిక కళాబృందం పాల్గొన్నారు.



# హోన్నజీపేట్ సొసైటీలో మహాజన సభ

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండలం హోన్నజీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శనివారం సొసైటీ చైర్మన్ మ్యాడారం రాజేందర్ రెడ్డి అధ్యక్షతన మహాజన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బి.గంగా నర్సయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు సంబంధించిన ఆదాయ, వ్యయాలు, ఇతర లావాదేవీలపై నివేదిక చదివి వినిపించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన మ్యాడారం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి,డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రైతులకు రైతు ప్రమాద బీమా కింద ఇదివరకు లక్ష రూపాయలు ఉన్న బీమా ఇప్పుడు రెండు లక్షల వరకు పెంచడం జరిగింది. ఇది ఎంతో హర్షనీయం.. ఈ పథకం ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి, డిసిసిబి చైర్మన్ కుంట మోహన్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు తమ తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు, సొసైటీ కార్యదర్శి బి.గంగానర్సయ్య, డైరెక్టర్లు బానవత్ పంగి, జనార్ధన్, గంగా నరేందర్, ధర్మేష్,సుభాష్ రెడ్డి, మోహన్ పాల్గొన్నారు.



# క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించాలి

**భీమదేవరపల్లి, విశాల భారతి:** రైతులు వ్యవసాయ రంగంలో క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించాలని, క్రిమిసంహారక మందులు లేకుండా పంటల దిగుబడి తీసేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రసూల్ పల్లి గ్రామంలో శనివారం దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు కోఆర్డినేటర్ మిడిదొడ్డి శ్రీకాంత్ అవగాహన కల్పించారు. అధిక మోతాదులో ఎరువుల వినియోగిస్తే కలిగే నష్టాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, బుక్య రాజేష్, సంజీవ్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దళారులను నమ్మి మోసపోవద్దు**
**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయగౌడ్**

**ధర్పల్లి, విశాల భారతి :** ధర్పల్లి మండలంలోని హోన్నాజీపేట్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో సాయగౌడ్ మాట్లాడుతూ.. ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని.. కావున రైతులు ఐకెపి సెంటర్లలో దాన్యం విక్రయించాలని, దళారులకు నమ్మి మోసపోవద్దని , ఐకెపి సెంటర్లలో రైతులకు సరైన మద్దతు ధర దొరుకుతుందని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో గల నర్సరీని పరిశీలించారు. వేసవికాలం సమీపిస్తున్న సందర్భంగా మొక్కలు ఎండిపోకుండా, మొక్కలకు నీరు సరిగ్గా అందేలా చూడాలని నర్సరీ నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, ఐకేపీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యకు చర్యలు తీసుకోవాలి

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా ,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ కార్యకర్తలకు తెలిపారు. శనివారం మండలంలోని ఎగ్లాస్పూర్, సోమారం, లక్ష్మన్నపల్లి, వెన్నంపల్లి, ఆరేపల్లి పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులను కార్యకర్తలు సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి నీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పా రు. గ్రామంలో ఏదేని సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దొంత సుధాకర్,జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసరి రఘు పాల్గొన్నారు.




# లిటిల్ హార్ట్స్ పాఠశాలలో ఇంగ్లీష్ ఫెస్ట్

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో శనివారం నాడు ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించిన ఇంగ్లీష్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుకా అల్లాడి శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించినటువంటి అన్ని విషయాలను వివిధ రకాలైన పాటలు, నాటిక, నృత్య, యాక్టివిటీస్ రూపంలో సులభతరంగా ఏ విధంగా నేర్చుకోవచ్చు అనే విషయాన్ని చూయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మిస్టరీస్ సాధన, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ మండలం అందాపూర్ గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవం జరిగింది. ఈ వేడుకలో కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,కాంగ్రేస్ నాయకులు, ఆలూరు మండల అధ్యక్షులు ముక్కెర విజయ గారు, మారుతి రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొంత మురళి తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా 'స్వచ్ఛ భారత్ ' కార్యక్రమం

**వనపర్తి, విశాల భారతి:** స్వచ్ఛభారత్ కార్యక్రమంతో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని అరవింద్ అన్నారు. శనివారం నెహ్రూ యువ కేంద్రం, ఎన్ సి సి అలూమిని అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ' మై భారత్ స్వచ్ఛ భారత్ ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు సేకరించి చెత్తా చెదారాన్ని తొలగించి కళాశాల ఆవరణాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు పి. అజిత్, బి.అరవింద్, విద్యార్థిని, విద్యార్థులు, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ పాల్గొన్నారు.



# సిరికొండలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సిరికొండ, విశాల భారతి:** సిరికొండ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీవో పీడీ సాయగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో పీడీ మాట్లాడుతూ.. సిరికొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించామని,ఆరుగాలం పండించిన ధాన్యన్ని రైతులు ఐకెపి సెంటర్లలోనే దాన్యం విక్రయించాలని, దళారులని నమ్మి మోసపోవద్దని ,సరైన మద్దతు ధర ఐకెపి సెంటర్లలలో లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం,సిసిలు నర్సయ్య, శేఖర్, పుష్ప, వివో ఏలు .రామ్ చందర్, స్వరూప, వివో అధ్యక్షులు మల్లెల సునీత, జయ, నాగమణి రైతులు శ్రీనివాస్, హనుమ గౌడ్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికైన డిసిసిబి చైర్మన్ కు సన్మానం

**ఆర్మూర్, విశాల భారతి:** నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ గా నూతనంగా ఎన్నుకోబడ్డ కుంట రమేష్ రెడ్డిని శనివారం నిజామాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రమేష్ రెడ్డి కిపలు సమస్యలను విన్నవించారు. సహకార సంఘాల ద్వారా ఆందించే పంట రుణాలను ఆసైన్మెంట్ భూములకు కుడా వర్తించేలా పంట రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ సాంబారు మోహన్, డిసిసిబి డైరెక్టర్లు,ఐడిసియంఎస్ డైరెక్టర్లు ,ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల సోసైటి చైర్మన్లు బినొల సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మండ్లు, నవీపేట్ చైర్మన్ అబ్బన్న తదితరులు పాల్గొన్నారు.




# నితిన్ 'తమ్ముడు'.. ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్స్ నుంచి ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ బ్యానర్ నుంచి క్రేజీ కాంబినేషన్‌లో ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది. యూత్ స్టార్ నితిన్, ఎంసీఏ, వకీల్ సాబ్ చిత్రాల డైరెక్టర్ శ్రీరామ్ వేణు కలయికలో రూపొందుతోన్న చిత్రం 'తమ్ముడు'. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. శనివారం యంగ్ టాలెంటెడ్ హాఈరో నితిన్ పుట్టినరోజు సందర్భంగా 'తమ్ముడు' సినిమా నుంచి మేకర్స్ టైటిల్ లోగో, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. టైటిల్ లోగో, పోస్టర్ చూస్తుంటే చాలా క్రియేటివ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్పెషల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం అన్నీ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను మెప్పించటానికి యూనిక్‌గా రూపొందుతోంది. 'తమ్ముడు' చిత్రంలో నితిన్ లుక్ చాలా కొత్తగా ఉంది. పోస్టర్‌ను గమనిస్తే ఓ బస్సు మీద చిన్నిపాటి గడ్డంతో నితిన్ కూర్చుని ఉన్నారు. ఆయన చేతిలో సుబ్రహ్మణ్యస్వామి ఆయుధమైన శూలం ఉంది. ఆయన చూపులు చాలా తీక్షణంగా ఉన్నాయి. బస్సును ఓ మహిళ డ్రైవ్ చేస్తోంది. బస్సులో సీనియర్ నటి లయ కనిపిస్తున్నారు. టైటిల్ లోగో, ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. గత చిత్రాలకు భిన్నంగా నితిన్ ఈ చిత్రంతో మెప్పించబోతున్నారని తెలుస్తుంది. అలాగే డైరెక్టర్ శ్రీరామ్ వేణు రొటీన్‌కు భిన్నంగా ఎంటర్‌టైనర్‌తో మెప్పించనున్నారు. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాపర్‌గా వర్క్ చేస్తున్నారు. కాంతార, విరూపాక్ష చిత్రాల సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తుండగా ప్రవీణ్ పూడి ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.

# బిజీ బిజీగా విశ్వక్.. వ్యాటే లైనప్!



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్.. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. వరుసగా షూటింగ్స్ లో పాల్గొంటున్నారు. ఒక్కొక్క సినిమాను పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. ఆరేళ్ల పాటు షూటింగ్ జరిగిన గామి మూవీతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న అఘోర శంకర్ పాత్రలో నటించి మంచి హిట్ ను అందుకున్నారు. ఇక త్వరలో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో సందడి చేయనున్నారు మాస్ కా దాస్. విశ్వక్ నటించిన ఈ పొలిటికల్ విలేజ్ డ్రామా.. సమ్మర్ కానుకగా మే 17వ తేదీన థియేటర్లలో రిలీజ్ కానుంది. హీరోయిన్ గా డీజే టిల్లు ఫేమ్ నేహా శెట్టి, లీడ్ రోల్ లో అంజలి నటిస్తున్న ఈ మూవీపై మంచి అంచనాలే ఉన్నాయి. దీంతోపాటు విశ్వక్ సేన్ అనేక నిర్మాణ సంస్థలతో పని చేస్తున్నారు. అందుకు సంబంధించిన క్రేజీ అప్డేట్స్ నిన్న వచ్చాయి. ఆ వివరాలివే.. మెకానిక్ రాకీ.. రవితేజ ముళ్ళపూడి దర్శకుడిగా ఈ సినిమా ద్వారా టాలీవుడ్ కు పరిచయమవుతున్నారు. ఎస్ ఆర్ టీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ ను రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు. జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. తెలుగమ్మాయి మీనాక్షీ చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. నిన్న మేకర్స్.. ఫస్ట్ లుక్ ను విడుదల చేశారు. అందులో విశ్వక్ సేన్.. స్టైలిష్ గెడ్డంతో మాస్ లుక్ లో కనిపిస్తున్నారు. లైలా.. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ ఇటీవల భగవంత్ కేసరితో సూపర్ హిట్ కొట్టిన షైన్ స్క్రీన్స్ తో పని చేస్తున్నారు. ఈ మూవీతో మరో కొత్త దర్శకుడు రామ్ నారాయణ్.. ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా మోషన్ పోస్టర్ కలర్ ఫుల్ గా కనిపిస్తోంది. తనిష్క్ బాగ్చి మ్యూజిక్ అందిస్తున్న ఈ మూవీలో విశ్వక్ సేన్.. లేడీ గెటప్ లో కనిపించనున్నారు.




# వరల్డ్ వైడ్ డే 1 భారీ వసూళ్లు అందుకున్న టిల్లు స్క్వేర్

లేటెస్ట్ గా టాలీవుడ్ ఆడియెన్స్ మంచి ఆసక్తిగా ఎదురు చూస్తూ వచ్చిన మరో అవైటెడ్ సీక్వెల్ చిత్రమే "టిల్లు స్క్వేర్". మరి స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ క్రేజీ ఎంటర్టైనర్ లో తన సరసన అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించగా మల్లిక్ రామ్ దర్శకత్వం వహించాడు. మరి ఈ సినిమా సాలిడ్ హైప్ నడుమ రిలీజ్ అయ్యి గత సినిమా తరహాలో సాలిడ్ టాక్ సంతరించుకుంది. మరి నిన్న నిర్మాత నాగవంశీ చెప్పినట్టుగానే మొదటి రోజు భారీ ఓపెనింగ్స్ ని టిల్లు నమోదు చేయడం విశేషం. తాను డెఫినెట్ గా ఈ చిత్రం 20 కోట్లకి పైగానే ఓపెనింగ్స్ వస్తాయని అంచనా వేశారు. మరి అనుకున్నట్టుగానే వరల్డ్ వైడ్ గా టిల్లు స్క్వేర్ ఏకంగా 23.7 కోట్ల గ్రాస్ ని రాబట్టి ఒక సెన్సేషనల్ ఓపెనింగ్ గా నిలిచింది. ఇది సిద్ధూ కెరీర్ లోనే బిగ్గెస్ట్ గ్రాఫ్ జంప్ అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో నేహా శెట్టి కూడా క్యామియోలో కనిపించగా సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ 4 సినిమాస్ వారు సంయుక్తంగా నిర్మాణం వహించారు.



# సందీప్ కిషన్ న్యూ ఫిలింకి టైటిల్ వైబ్




యువ నటుడు సందీప్ కిషన్ ఇటీవల ధనుష్ హీరోగా తెరకెక్కిన కెప్టెన్ మిల్లర్ మూవీలో ఒక కీలక పాత్ర చేసారు. అనంతరం విఐ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఊరు పేరు భైరవకోన మూవీ ద్వారా ఆడియన్స్ ముందుకి వచ్చి మంచి విజయం అందుకున్న సందీప్ తాజాగా స్వరూప్ ఆర్ఎస్జె దర్శకత్వంలో ఒక మూవీ చేస్తున్నారు. ఇటీవల మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, మసూద వంటి సినిమాలు నిర్మించిన స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్స్ సంస్థ పై రాహుల్ యాదవ్ నక్కా దీనిని గ్రాండ్ లెవెల్లో నిర్మిస్తున్నారు. నేడు ఈమూవీ టైటిల్ ని అనౌన్స్ చేసారు మేకర్స్. దీనికి వైబ్ అనే టైటిల్ ఫిక్స్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ ని కూడా రిలీజ్ చేసారు. యుద్ధం ఎంత పెద్దది అయినా సరే చుట్టు నలుగురు స్నేహితులు తోడు ఉంటే చాలు గెలుపు నీదే మిత్రమా అంటూ ఈ పోస్టర్ పై తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా స్పందించారు హీరో సందీప్. కాగా ఈమూవీ గురించిన ఇతర వివరాలు త్వరలో ఒక్కొక్కటిగా వెల్లడి కానున్నాయి.

# ప్రతి మహిళ చూడాల్సిన చిత్రం మెర్సి కిల్లింగ్ : సాయి కుమార్




సాయి సిద్ధార్ధ్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కిన సినిమా "మెర్సి కిల్లింగ్" సాయి కుమార్, పార్వతీశం, ఐశ్వర్య, హారిక ప్రధాన పాత్రల్లో సిద్ధార్ధ్ హరియల, మాధవి తాలబత్తుల నిర్మిస్తున్న ఈ సినిమాకు శ్రీమతి వేదుల బాల కామేశ్వరి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకు జి.అమర్ సినిమాటోగ్రాఫి అందిస్తుండగా ఎం.ఎల్.రాజా సంగీతం అందిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ ను యువ హీరో ఆకాష్ పూరి విడుదల చేశారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి కుమార్, కోనా వెంకట్, పూరి ఆకాష్, యాంకర్ రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటుడు సాయి కుమార్ మాట్లాడుతూ... మెర్సీ కిల్లింగ్ అనే సినిమా స్వేచ్ఛ అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. స్వేచ్ఛ పాత్రలో హారిక బాగా నటించింది. దర్శకుడు సూరపల్లి వెంకటరమణ చక్కటి కథతో ఈ సినిమాను తెరకెక్కించారు. పార్వతీశం, ఐశ్వర్య పోటీ పడి నటించారు. నేను ఈ సినిమాలో మరో మంచి రోల్ లో ప్రేక్షకుల ముందుకు రావడం సంతోషంగా ఉంది. ప్రతి మహిళ చూడవలసింది సినిమా మెర్సీ కిల్లింగ్ అని సమాజంలో ఆడవారిపై జరుగుతున్న అకృత్యాలు ఈ సినిమాలో కళ్ళకు కట్టినట్లు చూపించారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రం మెర్సీ కిల్లింగ్ . స్వేచ్ఛ అనే అనాధ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ ప్రారంభం అవుతుందని, అందరికి ఈ సినిమా కనెక్ట్ అవుతుందని అందరూ ఆర్టిస్టులు టెక్నీషియన్స్ కష్టపడి పనిచేశారని సినిమా బాగుందని ప్రివ్యూ చూసిన అందరూ అంటుంటే సంతోషంగా ఉందని దర్శకుడు వెంకటరమణ ఎస్ తెలిపారు.

# రాశీఖన్నా డ్రీం దర్శకుడు



దశాబ్ద కాలం క్రితం ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను హీరోయిన్ గా మెప్పించిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు రాశి ఖన్నాకు నటిగా మంచి మార్కులు పడ్డాయి. సౌత్ ఇండస్ట్రీలో ముఖ్యంగా టాలీవుడ్ లో హీరోయిన్ గా రాణించాలంటే సన్నగా నాజూకుగా ఉండాలి. ఆ విషయాన్ని పట్టిన రాశి ఖన్నా కష్టపడి చాలా బరువు తగ్గి బొద్దుగుమ్మ కాస్త ముద్దుగుమ్మ అన్నట్లు తయారు అయ్యింది. ఆమె కోరుకున్నట్లుగానే సన్నగా అయ్యాక యంగ్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కాయి. ప్రస్తుతం సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా రాశి ఖన్నా ఎక్కువ దృష్టి పెట్టింది. హిందీలో వరుసగా సినిమాలకు కమిట్ అవుతోంది. తాజాగా ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. తనకు ఇండస్ట్రీలో ఒక డ్రీమ్ ఉందని, అదే దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వర్క్ చేయాలి. ఆయనతో నేనే కాదు దాదాపు అందరు హీరోయిన్స్ కూడా ఆయన దర్శకత్వంలో ఒక్కసారి అయినా నటించాలని కోరుకుంటారు. ఆయన సినిమాల్లో హీరోయిన్స్ కి ఉండే ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆడవారిని గొప్పగా చూపించే దర్శకుల్లో సంజయ్ లీలా భన్సాలీ ముందు ఉంటారు. ఆయన సినిమాలను విమర్శకులు సైతం మెచ్చుకుంటూ ఉంటారు. అలాంటి గొప్ప దర్శకుడి దర్శకత్వంలో నటించడం అనేది నా కల అంటూ రాశి ఖన్నా చెప్పుకొచ్చింది. ఇక రాశి ఖన్నా ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే... ది సబర్మతీ రిపోర్ట్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీగా ఉంది. మరో వైపు ఫర్జీ అనే వెబ్ సిరీస్ తో ఈ అమ్మడు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఫర్జీ పై రాశి ఖన్నా చాలా నమ్మకం గా కనిపిస్తోంది. ప్రస్తుతానికి తెలుగు లో మాత్రం రాశి ఖన్నా సినిమాలు ఏవీ లేవు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.